

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి



16లో.. మంత్రి సీతక్క

- గిరిజన విద్యపై శ్రద్ధ పెట్టని వైనం ...
- ఏజెన్సీ విద్యకు గుదిబండగా మారిన సదరు అధికారి..?
- మెస్ బిల్లుల చెల్లింపులలో పర్సెంటేజీల పర్వం..?
- లెక్క తేల్చాలని ప్రాజెక్టు అధికారిని కోరుతున్న గిరిజన సంఘాలు..
- ఆశ్రమ హాస్టళ్ల పర్సెంటేజీల మత్తులో అధికారులు..?
- విద్యార్థులకు మెనూ ప్రకారం అందని పౌష్టికాహారం..?
- ఐటిడిఏ పరిధి పాఠశాలల్లో కుంటు పడుతున్న గిరిజన విద్య..
- వెక్కిరిస్తున్న ఆశ్రమ పాఠశాలల పర్యవేక్షణ లోపం..?
- ఆశ్రమ పాఠశాలల బిల్లుల పైనే అధిక శ్రద్ధ...?
- గిరిజన విద్య పైన శూన్యం...!?
- కానరాని పియం అర్బీ విభాగం..?
- గిరిజన విద్యపై ఐటిడిఏ పీవో మౌనంతో.. విద్యార్థుల భవిష్యత్ అంధకారమేనా..?

# ఏజెన్సీ విద్యకు గ్రహణం




**ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త :** తరాలు మారుతున్న గిరిజన బిడ్డల తలరాత మారడంలే... అడవి బిడ్డల విద్య అభివృద్ధికి కోట్ల రూపాయల ఖర్చు అంటూ కాగితాలకే పరిమితమైతున్న కాకి లెక్కలతో... కారడవి దాటకలేక కొలువు కోసం కాలే కడుపుతో పాట్లు పడుతున్న గిరిజన విద్యార్థులెందరో... గిరిజన విద్యా వ్యవస్థ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామంటూ ఐటీడీఏ విద్యాశాఖ అధికారులు చెప్పే హామీలన్నీ నీటి మీద రాతలుగానే మిగులుతున్నాయి.. గిరిజన ప్రాంతాల్లో నేటికి గిరిపుత్రులకు విద్య అందని ద్రాక్షలానే ఉన్నది.దశాబ్దాల నుండి నేటికి గిరిజనుల్లో విద్యాశాతం అన్ని వర్గాల ప్రజల కంటే అధమ స్థానంలోనే ఉన్నది .గిరిజన విద్యా వైద్య అభివృద్ధి కోసం ఏర్పడిన ఐటిడిఏ ఏటూరునాగారం పరిధిలో గిరిజనులకు సంపూర్ణంగా అందించలేక చతికలబడి పడిపోయింది.గిరిజన విద్యకు కేటాయించిన నిధులను అక్రమార్కులు జేబులు నిపుకునే పనిలో నిమగ్నమయ్యారు.ఏటూరు నాగారం ఐటిడిఏకు గిరిజనుల విద్యకోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించినప్పటికీ అవి క్షేత్ర స్థాయికి చేరడం లేదనే ఆరోపణలు బహిరంగంగానే వినబడుతున్నాయి.దేవుడి కరుణించినా... పోచమ్మ మాయం చేస్తోందనే చందంగా ఐటిడిఏ విద్యావిభాగం ఉందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

2వ పేజీలో...

# మంచినీటి చెరువు కలుషితంపై నిరసనలు



2 లో..

**కలుషితానికి కారణమైన పౌల్ట్రీ హెచరీస్‌ను మూసివేయాలని ధర్నా**

**పెద్దఎత్తున ఆందోళనలకు సిద్ధమైన యువత-ప్రజలు**



**రాయపర్తి, ప్రభాతవార్త :** కొన్నేళ్లనుంచి రాయపర్తి మండల ప్రజలకు తాగునీరు అందించిన మంచినీటి చెరువు కలుషితమై ప్రజలకు తాగునీరు కరువైపోయింది. దీంతో మండల ప్రజలు, యువత మంచినీటి చెరువు కలుషితానికి కారణమైన శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హెచరీస్‌ను మూసివేయాలని కోరుతూ పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలతో ఆందోళనకు పూనుకున్న వైనం బుధవారం రాయపర్తి లో నెలకొంది. ఈసందర్భంగా ప్రజలు, యువత స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాచేసి ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేశారు.

# పామాయిల్ సాగుతో అధిక లాభాలు..



- సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- ఆయిల్‌పామ్ సాగులో రాష్ట్రంలో జనగామ జిల్లాకు ఐదవస్థానం
- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** దేశంలో వంటనూనెల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుండడంపట్ల వంట నూనెల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పామాయిల్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ప్రపంచంలోనే అత్యధిక దిగుబడి ఇచ్చే నూనె గింజల పంటలలో ఆయిల్‌పామ్ ఒకటని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఈ పంట సాగుచేసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పేర్కొన్నారు. ఇందుకుగాను రైతులను డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

8లో..

# ఏజెన్సీ విద్యకు గ్రహణం..?

మొదటిపేజీ తరువాయి

ఏటూరునాగారం ఐటిడిఏ కు సంబంధించి విద్యకు కేటాయించిన మొత్తం నిధులతో పాటు,ఇప్పటివరకు ఖర్చు చేసినవి ఎంత అనేది శ్వేతపత్రం విడుదల చేయాలనే డిమాండుని గత కొన్ని రోజులుగా గిరిజన సంఘాలు గొంతేత్తుతూనే ఉన్నాయి.మరో ప్రక్క ఆశ్రమ పాఠశాలల విద్యావిధానం కుంటుపడుతోంది.గిరిజనుల అభివృద్ధికి ఐటిడిఏ లు ఏర్పడి మూడున్నర దశాబ్దాలు కావస్తున్నా నేటికి ఆదిమ తెగలకు చెందిన ఒక్క ఐఏఎస్,ఐపిఎస్ అధికారులను తయారు చేసిందే లేదు.ఐటిడిఏ అధికారులు గిరిజనులను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యాలు మరచి అక్రమ సంపాదనే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారనే వాదన ఆదివాసీ సంఘాలు బలంగా వినిపిస్తున్నాయి.

ఉపాధ్యాయులు లేని చోట సిఆర్టి లను తీసుకొని విద్యా బోధన గత కొన్నేళ్లుగా చేస్తున్నారు. సిఆర్టి ల నియామకం విషయంలో కూడా ప్రధాన విద్యా అధికారి చేతివాటం చూపిస్తూన్నాడని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతాలలో గత ఏడాది 10వ తరగతి ఫలితాలు చాలా గణనీయంగా పడిపోయాయి.పదుల సంఖ్యలో విద్యార్థులు ఉతిర్ణత కోల్పోయారు. పెద్ద సారు నిర్లక్ష్యంతో ఉపాధ్యాయులు సక్రమంగా పాఠ్యబోధన చేయక పోవడంతోనే తమ బిడ్డలకు మెరుగైన విద్య అందక పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేకపోయారని తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారు. గిరిజన విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ఐటీడీఏ విద్యాశాఖ విభాగం తమ స్వార్ధంతో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెడుతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. కోట్ల రూపాయలు నిధులు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన విద్యకి కేటాయిస్తున్నా... ఐటిడిఏ విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యపు దోరణితో కార్యాలయనికే పరిమితమై ఏజెన్సీలో గిరిజన విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన ఘనత ఐటీడీఏవిద్యా శాఖ అధికారులకే దక్కుతుంది.

**కానరాని పియం అర్ సి విభాగం..?**

ఏజెన్సీ ప్రాంత ఐటిడిఏ ల్లో గిరిజన విద్యకోసం పర్యవేక్షణ విభాగంగా పేర్కొనే పియంఅర్సి లు ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఏటూరునాగారం ఐటిడిఏలో మాత్రం ఆ విభాగం మచ్చుకైన కానరాకుండా పోయింది.ఏడాదికి ఒక్కసారి కూడా గిరిజన విద్యాశాఖ అధికారి పర్యవేక్షణ చేయక, ఆ అధికారి కాలుమోపని ఐటిడిఏ పాఠశాలలు ఎన్నో వున్నాయి అంటే అతిశేయోక్తి గా ఉంటుంది. పర్యవేక్షణ లోపంతో గిరిజన విద్య కుంటుపడుతోంది.గిరిజన విద్యార్థులు డ్రాప్ అవుట్స్ గా మారి తమ విలువైన భవిష్యత్తును కోల్పోతున్నారు.గత రెండు ఏండ్ల కాలంలో గిరిజన ప్రాంతాల్లో డ్రాప్ అవుట్స్ సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.విద్యాహక్కు చట్టం అమలు చేయడంలో ఐటిడిఏ అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది.పియంఅర్సి విభాగం ను బలహీన పర్చడంలో విద్యాశాఖ అధికారి పాత్ర ప్రధానమైనది అని గిరిజన ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**ఆశ్రమ పాఠశాలల బిల్లుల పైన వున్న శ్రద్ధ.. గిరిజన విద్య పైన శూన్యం..?**

ఆశ్రమ పాఠశాలల్లో విద్య పైన శ్రద్ధ విద్యాశాఖ అధికారులకు లేకుండా పోతోంది.సకాలంలో విద్య, పౌష్టికారం అందించడంలో ఐటిడిఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవవహరిస్తున్నారనే వాదన గిరిజనుల్లో బలంగా నాటుకుంది. గిరిజన విద్యాశాఖ అధికారులకు ఆశ్రమ పాఠశాలల్లో నెలవారీ మెస్ బిల్లుల కమిషన్లపై వున్నా శ్రద్ధ..గిరిజన విద్య పైన లేకుండాపోయింది.ఎక్కడ ఎంత పర్సెంటెజీ కొట్టేయాలని ధ్యాస తప్ప నాణ్యమైన విద్యను అందించాలనే సోయి బొత్తిగా లేకుండా పోయింది.

**డిఎల్ సి నిర్వహణలో సంబంధిత అధికారి నిర్లక్ష్యం...?**

ఏజెన్సీ యువతకు ఉపాధి కల్పించాలనే భరోసా ఐటిడిఏ అధికారులు కల్పించడంలో విఫలం అవుతున్నారు.గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పోటీ పరీక్షల్లో గిరిజన యువత ప్రతిభ కనబరిచినా....దేవుడు వరం ఇచ్చిన పూజారి అడ్డొచ్చినట్లు జన్యునిటి నిర్ధారణ చేయడంలో సంబంధిత అధికారి నిర్లక్ష్యంతో గిరిజన యువత నిరుద్యోగులుగా మిగిలిపోయారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి. 2017 ఫారెస్ట్ ఉద్యోగాల్లో,పంచాయితీ సెక్రటరీ ఉద్యోగాల్లో గిరిజన యువత ప్రతిభ కనబర్చారు. సంబంధిత అధికారి డిఎల్ సీ నిర్వహించినా..జన్యునిటి నిర్ధారణ చేయడంలో జాప్యం చేశారనే విమర్శలు భాదితులనుండి వ్యక్తమవుతున్నాయి.డి ఎల్ సి నిర్వహణ,జన్యునిటి నిర్ధారణ జాప్యంతో నిరాశ్రుయులు అయిన బాధితులు సదరు అధికారి పై ప్రాజెక్ట్ అధికారి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్ ని చరవాణిలో పలుమార్లు సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

**గిరిజన విద్యపై ఐటిడిఏ పీవో మౌనంతో..విద్యార్థుల భవిష్యత్ అందకారమేనా..?**

నిర్లక్ష్య పూరితమైన విధులు నిర్వర్తిస్తున్న ప్రధాన విద్యాశాఖ అధికారి, ప్రాజెక్ట్ అధికారిని తప్పు త్రోవ పట్టిస్తున్నాడని ఆదివాసీ సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ఆదిమ, గిరిజన తెగలకు నాణ్యమైన విద్యను అందిచడంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యాశాఖ లోపభూయిష్టం అయిన పని తిరుతో విద్యా వ్యవస్థ గాడి తప్పినట్లు ఆదివాసీ సంఘాలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. చరవాణిలోనే పర్యవేక్షణ జరుగుతున్నట్లు విమర్శలు గుప్పు మంటున్నాయి.ప్రాజెక్ట్ అధికారి మౌనం విలువ వేల మంది అడవి బిడ్డల జీవితం అనే వాస్తవాన్ని గ్రహించాలి.సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అధికారం కలిగిన ప్రాజెక్ట్ అధికారి ఇకనైనా మౌనం వీడి, విద్య పైన దృష్టి సారిస్తారా లేదా.. అని వేచి చూడాలి...

**కొర్స నర్సింహా మూర్తి.. ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు..**



అడవి బిడ్డలను నాగరికులను చేయాలి అంటే నాణ్యమైన విద్యతో పాటు ఏజెన్సీ విద్య వ్యవస్థలు మెరుగైన సౌకర్యాల కల్పన కూడా జరగాలి. ఉన్నత విద్యను అభ్యసించి సమర్ధత కలిగిన గిరిజన ఉధ్యాయులకు వృత్తి పరమైన నైపుణ్యం కొరకు శిక్షణ ఇవ్వాలి. ఆంగ్ల భాష పైన ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అవసరం. గిరిజన నిరుద్యోగులకు స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు ప్రవేశ పెట్టాలి.పదవతరగతి విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలి.

**డిప్యూటీ డైరెక్టర్ పై సమగ్ర విచారణ చేయాలి...**

**గొప్ప సమ్మరావు.. గిరిజన ఉపాధ్యాయ (ట్రైబల్ వెల్ఫేర్) సంఘాల చైర్మెన్**



గిరిజన విద్యా అభివృద్ధి పై నిర్లక్ష్యం వహిస్తున్నారు. గిరిజన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. బదిలీల, పదోన్నతలలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉన్నత అధికారులకు తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టు విషయంలో కమిషనర్ కు క్లారిఫికేషన్ డి డి రాయాల్సింది ఉండగా ..పీవో చేత రాయించి ప్రాజెక్ట్ అధికారిని తప్పుదోవ పట్టించారు.ఈ అధికారి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

# మంచినీటి చెరువు కలుషితంపై నిరసనలు

మొదటిపేజీ తరువాయి

సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. రాయపర్తి పట్టణ ప్రజలకు తాగునీరు అందించే మంచినీటి చెరువు కొద్దినెలలుగా కలుషితం కావడమే కాకుండా చెరువునుంచి దుర్గంధ భరితమైన వాసనతో పట్టణ ప్రజలు ఇబ్బందులు నెలకొంటున్నారు. దీంతో పట్టణ ప్రజలు యువకులు పెద్దలు బుధవారం అంగడి ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసుకుని సుమారు యాబైమంది యువతతోపాటు రిటైర్డు ప్రధానోపాధ్యాయులు వివిధ రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అంతా కలిసి రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చెరువు కలుషితానికి కారణమైన పౌల్ట్రీ హెచరీస్‌ను మూసివేసేదాక విశ్రమించమని, ఒకప్పుడు మంచినీళ్ల చెరువును సస్యశ్యామలమైన రాయపర్తిని అందిస్తామని వాగ్దానం ఏశారు. ఈసందర్భంగా పట్టణ ఎస్సారెస్పీ డీఈ కిరణ్‌కుమార్‌తో కలిసి సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హెచరీస్‌నుంచి చెరువులోకి వచ్చే కెమికల్ వాటర్‌ను, కోడి ఎరువును, డంప్‌చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు పౌల్ట్రీ హెచరీస్ మూసివేయాలనే నినాదాలతో ధర్నా చేసి ఎమ్మార్వోకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా చెరువులో నీటిని బాటిల్ ద్వారా తీసుకవచ్చి తహసీల్దార్‌కు చూపించారు. నిరసన కార్యక్రమంలో రాయపర్తి పట్టణ యువకులు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, పర్యావరణ హితం కోరే రావుల భాస్కర్, రైతులు రాయపర్తి పరిరక్షణ కమిటీ ఉద్యమకారులు పాల్గొన్నారు.




# వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

**మంత్రి ధనసరి అనసూయ సీతక్క**

**విద్యార్థినిలతో కలిసి అల్పాహారం చేసిన మంత్రి, కలెక్టర్**

**గిరిజన సంక్షేమ, షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాల సందర్భన**

**హాస్టల్ల నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన మంత్రి**

**స్వచ్ఛమైన మంచినీటితోనే ఆరోగ్యాలు పదిలం**

**మిని జాతర పనులు ప్రధాన జాతరకు ఉపయోగపడాలి**

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

వసతి గృహాల్లో విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సూచించారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని గడిగడ్డ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా వుంది అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. మంచి విద్యను అభ్యసించాలని సూచించారు. భోజనం ఎలా వుంది, అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అనుమతి లేకుండా విద్యార్థినులు బయటకు వెళ్తున్నారా అని వార్డను అడిగారు. ఈ సందర్భగా మంత్రి కలెక్టర్ విద్యార్థినిలతో కలసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చొని మంత్రి కలెక్టర్ విద్యార్థినిలతో కలిసి అల్పాహారం చేశారు. అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని మంత్రి, కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అల్పాహారం నాణ్యతను పరిశీలించెందుకు విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. ఉప్మా బాగుందని రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన అల్పాహారం, భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. హాస్టల్లో ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును (డైనింగ్ హాల్) నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని దసరా సెలవులో షెడ్ నిర్మించాలని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి ప్రక్క నున్న షెడ్యూల్ కులముల బాలికల వసతి గృహంను సందర్శించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ లేదని నిర్వాహకులు మంత్రికి తెలుపగా, ఖాళీ స్థలంలో దసరా సెలవుల్లో షెడ్ (డైనింగ్ హాల్)ను నిర్మించాలని మంత్రి తెలిపారు. ఏమైనా మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నట్లయితే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి తెలిపారు.

**స్వచ్ఛమైన మంచినీటితోనే ఆరోగ్యాలు పదిలం.. మంత్రిసీతక్క**

జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించేందుకు సంబంధిత అధికారులు బాధ్యతయుతంగా పనిచేయాలని, కలుషితమైన మంచినీటిని అందించిన పక్షంలో పలు రకాల వ్యాధుల బారిన పడవలసి వస్తుందని సీతక్క అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌లతో కలిసి మంత్రి సీతక్క గ్రామీణ మంచినీటి సహాయకులు, నీటి నాణ్యత, పరిరక్షణ అనే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మంచినీటి సరఫరా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా రాష్ట్రవ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని నేటినుండి నాలుగు రోజులపాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతుందని వివరించారు. గ్రామీణ మంచినీటి శాఖ అధికారులు నిత్యం గ్రామాలలో పర్యటిస్తూ నీటి సరఫరాపై దృష్టి సారించాలని, పైపులైలను పరిశీలించి నీటిని సరఫరా చేయాలని సూచించారు. కలుషితమైన నీటిని సేవించడం వలన అనేక గ్రామాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, మూత్రపిండాలు చెడిపోవడం, క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సరఫరా విషయంపై ఎలాంటి ఆరోపణలు వచ్చిన సంబంధిత అధికారులు వెంటనే పత్రికా ముఖంగా వివరణ ఇవ్వాలని, కొందరు కావాలనే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. మానవునికి గాలి ఎంత అవసరమో శుద్ధమైన మంచినీటిని సేవించడం అంత అవసరమని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం మంచినీటి కోసం విడుదల చేస్తున్న ప్రతి పైసా ప్రజలకు ఉపయోగపడే విధంగా అధికారులు చూసుకోవాలని నామమాత్రంగా నిర్లక్ష్యంగా పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగు నియోజకవర్గంలో కొత్తగూడ, గంగారం మండలాలకు మంచినీటి సరఫరా చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, జిల్లాలోని కొన్ని మండలాల్లో సైతం పనులు పూర్తి చేసి నీటిని అందించడం జరుగుతుందని అన్నారు.

**మినీ జాతర పనులు ప్రధాన జాతరకు పనికి వచ్చేలా చెయ్యాలి. మంత్రి సీతక్క...**

వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మినీ మేడారం జాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మినీ జాతర పనులు మహా జాతరకు ఉపయోగపడేలా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికి ఆయా పనులు శాశ్వతంగా ఉండకపోవడం వల్ల మరల అవే పనులు చేపట్టవలసి వస్తున్నదని ఇప్పటి నుండి చేపట్టే పనులు దీర్ఘకాలంగా ఉండే విధంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం స్పర్స్ పథకాన్ని ప్రవేశపెట్టిన దృశ్య జాతరకు నిధులు వచ్చే అవకాశం ఉందని, జాతరకు విడుదలయ్యే నిధులతో గద్దెల చుట్టూ ఫ్లోరింగ్ చేయడంతో పాటు నిత్యం మంచినీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర సమయంలో కోట్లాది మంది భక్తులు రావడమే కాకుండా సెలవు దినాల్లో సైతం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి మేడారం చేరుకుంటున్నారని వారికి సైతం వసతులు కల్పించాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని అన్నారు. గతంలో జాతరలో పనిచేసిన అధికారులు సూచనలు సలహాలను జిల్లాలో బాధ్యతలు చేపట్టిన కొత్త అధికారులు తీసుకోవాలని తాను మంత్రి అయినప్పటికి స్థానిక ఎమ్మెల్యేగా జాతర అదనపు నిధులు తేవడానికి కృషి చేస్తానని అన్నారు. భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన పక్షంలో ములుగు జిల్లాలో జిల్లా అధికారులను భక్తులు ఎన్నటికి మర్చిపోలేరని, ములుగు జిల్లాకు డైనమిక్ కలెక్టర్ రావడం జిల్లా ప్రజల అదృష్టమని హర్షం వ్యక్తం చేశారు. 2024 లో జరిగిన మహా జాతర సందర్భంగా చేపట్టిన పనులకు నిలిచిపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించడానికి చర్యలు తీసుకుంటానని, మేడారంలో చేపట్టే పనులు శాశ్వతంగా ఉండే విధంగా అన్ని శాఖల అధికారులు చొరవ చూపాలని అన్నారు.

# పాకాల ప్రభుత్వ మెడికల్ కళాశాలకు ప్రార్ధీవ దేహం



చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

కళాశాల ప్రారంభం కాగానే వచ్చిన మొదటి మృతదేహం వైద్య, విద్య, పరిశోధనలకు నాంది ఆదారంగా నిలిచిన ఉప్పరపల్లి వాసులు. తాను మరణించిన మరికొంత మందికి ఉపయోగపడాలనే లక్ష్యంతో ఓ గ్రామీణ ప్రాంతంలోని వారు ఏకంగా తన యొక్క తండ్రి మృతదేహాన్ని ఖనంన చేయకుండా పరిశోధనల నిమిత్తం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించి ఆదర్శంగా నిలిచిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం నెలకొంది. ఉప్పరపల్లి గ్రామ నివాసి కోన్‌రెడ్డి ఆయిల్‌రెడ్డి(85) అనారోగ్యంతో మరణించారు. సమాజ హితం కోరం కుటుంబ సభ్యులు కుమారుడు రామ్మోహన్‌రెడ్డి, భార్య ఉపేంద్ర, మనుమడు, మనుమరాజు, వైద్య విద్య నిమిత్తం మెడికల్ కాలేజికి అప్పగించుటకు ముందుకు రాగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అంబులెన్స్‌లో ప్రార్ధీవ దేహాన్ని, నర్సంపేటలోని పాఖాల ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాసికి అనాటమి విభాగం ప్రొఫెసర్, అనాటమీ సిబ్బంది ప్రేమ్‌కుమార్‌కు అప్పగించనైనది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ మాట్లాడుతూ ఈ ప్రార్ధీవ దేహంతో 100మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేరుచకుంటారు. శస్త్ర పరిశోధనకు కుడా తోడ్పడుతుంది. ప్రార్ధీవ దేహం కాలుస్తే బూడిదవుతుంది. పాతి పెడితే మట్టి అవుతుంది అన్నారు. గతంలో తొలిసారిగా కేఎంసీ వరంగల్ కాలేజి నారాయణరావు శరీరాన్ని దానంగా ఇచ్చాడన్నారు. అలాగే కోన్‌రెడ్డి అయిల్‌రెడ్డి పాకాల ప్రభుత్వ మెడికల్ కాలేజికి మొదటి శరీర దాత అని ప్రిన్సిపాల్ అన్నారు. నేత్ర శరీర అవయవ దానాలు మానవాళికి మహా ఉపయోగాలని, మరణానంతరం అందరు నేత్ర అవయవ శరీర దానాలు చేయడానికి ముందుకు రావాలన్నారు. వివరాలకు 8790548706 సెల్ నెంబర్ సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోన్‌రెడ్డి మల్లారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రాజమౌళి, ఉపాధ్యక్షులు, కే.శంకర్రావు యాదవ్, ప్రధాన కార్యదర్శి, సలహాదారు రాజేంద్రప్రసాద్, కార్యనిర్వాహక సభ్యులు అనంతుల కేదారి, రామచందర్, మనోహర్, చల్ల వెంకట్రెడ్డి, వీరస్వామి, చింతల జయేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, తదితర సామాజిక వాధులు పాల్గొన్నారు.




## రైతు రుణమాఫి డబ్బులు అందజేయాలి

కురవి, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు రైతు రుణమాఫి నగదును వెంటనే ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని బలపాల ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణం మాఫి చేసిది కాని అర్హులైన రైతులకు డబ్బులు ఇవ్వడంలో బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫి డబ్బులు అంజేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రున్‌వాల్, రామకృష్ణ, హరిలాల్, స్వామి, ఈరా, వెంకన్న, రమేష్, ధర్మ పాల్గొన్నారు.

## పంట పొలాల్లో కొండ చిలువ ప్రత్యక్షం

**-అటవీశాఖ అధికారులకు అప్పగింత**

నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఓ రైతు తన పత్తి చేనులో భారీ కొండ చిలువ ప్రత్యక్షం కావడంతో ఇది గమణించి సమీప రైతులు, గ్రామస్తులు భయభ్రాంతులకు గురైన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్ర సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. రైతు కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన గుండాల కుమారస్వామి అనే రైతు పత్తి చేనులో కూలీలు, కుటుంబ సభ్యులు చేనులో కలుపు తీయడంతో పాటు పత్తి ఏరుతుండగా ఆ చేనులో కొండ చిలువ ప్రత్యక్షం కావడంతో వచ్చిన కూలీలు, కుటుంబ సభ్యులు పరుగులు తీశారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రానికి చెందిన పిట్టల రమేష్ అనే వ్యక్తికి రైతు కొండ చిలువ సమాచారాన్ని తెలియజేయడంతో అక్కడికి చేరుకున్న పిట్టల రమేష్ ఆ కొండ చిలువను చాకచక్యంగా పట్టుకొని స్థానిక పోలీస్ సెంటర్‌లో అప్పగించారు. స్థానిక పోలీసులు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి అధికారులకు అప్పగించారు. అందరిని భయభ్రాంతులకు గురి చేసిన కొండ చిలువ సంఘటనతో పలువురు ఆశ్చర్యపోయారు. ఈ నేపథ్యంలో చాకచక్యంగా కొండ చిలువను పట్టుకొని పోలీస్ అధికారులకు అప్పగించిన రమేష్‌ను గ్రామస్తులు రైతులు అభినందించారు.

## అతిత్వరలోనే సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సేవలందించనుంది

గార్ల, సెప్టెంబర్25 ప్రభాతవార్త:



మండల పరిధి సత్యనారాయణపురం సబ్‌స్టేషన్ నుండి అతిత్వరలోనే విద్యుత్ సేవలు అందించనుందని మండల విద్యుత్ శాఖ ఏఈ మహేందర్‌బాబు తెలిపారు. మండల పరిధి సత్యనారాయణపురం గ్రామంలో గతంలో నిర్మించి అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ తిరిగి ఉపయోగంలోకి తీసుకరావాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఉన్నతాధికారులతో మాట్లాడారని, ఎమ్మెల్యే కోరం కనకయ్య, విద్యుత్ సిఎండి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సత్యనారాయణపురం సబ్‌స్టేషన్‌ను పున:ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిసరాలను శుభ్రం చేసి మరమ్మతులు చేయడం జరుగుతుందని మరోవారం రోజులలో సబ్‌స్టేషన్ పూర్తి స్థాయిలో విద్యుత్ సేవలు అందించనున్నందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిఈ కిషన్, ఎస్ఈ నరేష్, డిఈ విజయ్, ఏడిఈ రమేష్, ఏఈ మహేందర్‌బాబు, విద్యుత్‌సిబ్బంది, తదితరులున్నారు.

## రాజీ మార్గమే రాజా మార్గం

మరిపెడ, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



ప్రజలు ద్వేషాభావాలను తగ్గించుకొని రాజీమార్గాన్ని అలవాటు చేసుకోవాలని రాజీమార్గమే రాజామార్గం అని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సట్ల రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం సిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ నెల 28న జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నందున కక్షిదారులందరు రాజీకి సిద్దంగా ఉండాలని కోరారు. ఒక గ్రామంలో ఉండేవారు ద్వేషాలకు లోనై తమ సమయం, డబ్బు వృధా కావొద్దని తెలిపారు. చిన్నచిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి పెద్దగా చూసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే నష్టమే తప్పా లాభం లేదన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట ఎస్సైలు బొలగాని సతీష్, సంతోష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అరెస్ట్‌చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి

గార్ల, సెప్టెంబర్25 ప్రభాతవార్త:



శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న బిఆర్‌ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తు వెంటనే విడుదల చేయాలని ఇల్లందు నియోజకవర్గ మాజి శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆమే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అదుపులో ఉన్న మండల బిఆర్‌ఎస్ నాయకులను సందర్శించి సంఘుబావం తెలిపారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు బయ్యారం మండలంలో ప్రధానరోడ్‌లోని 1840 గజాల అభివృద్ది గల స్థలాన్ని కొందరు రియల్‌ఎస్టేట్ యజమానులు కబ్జాచేయాలని చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని, అభివృద్దికి తోడ్పాటు అందించాలని పరిరక్షణ కమిటి ఆద్వర్యంలో శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేస్తున్న నాయకులను అరెస్ట్ చేయడం విచారకరమన్నారు. స్థలం అక్రమణకు గురి కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అభివృద్ది కోరకు వినియోగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పోలీస్‌అదుపులో ఉన్న మండల బిఆర్‌ఎస్ నాయకులు బిఆర్‌ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, శీలంశెట్టి రమేష్, తోట కొండల్‌రావు, గాజుల గణేష్, చంద్రశేఖర్, తదితరులున్నారు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు ప్రముఖ బిల్లడ్ నలబాల రవికుమార్ ఆర్ఓప్యూరిఫైర్‌ను మంగళవారం ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన బిజినెస్ రంగంలో వచ్చిన సంపాదనలో 10 శాతం డబ్బులు పేద విద్యార్థులకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. ప్యూరిఫైర్ వాటర్ త్రాగడం వల్లన అనేక జబ్బులు దూరం అవుతాయన్నారు. ఈ వాటర్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం పాపమ్మ, పిఆర్‌టియు జిల్లా ప్రెసిడెంట్ ఈఉనూరి రవీందర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ ఈదునూరి రవీందర్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ పూజారి సురేందర్‌గౌడ్, ప్యూరిఫైర్ దాత నలబాల రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు వీరగంటి ఆంజనేయులు, పరిపాటి సుధాకర్‌రెడ్డి, మంచాల రమేష్, రవీందర్, అజాం, సుభాష్, సుష్మ, అశోక్, రవి, భాస్కర్, రమేష్, రవీందర్, అజాం, సుభాష్, సుష్మ, అశోక్, రవి, భాస్కర్, రాజేష్, సీఆర్పీలు సంపత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ఇలా..! పోయేదెలా..?

మరిపెడ, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



మున్సిపాలిటి కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయానికి వెళ్లే దారి బురదమయంగా మారింది. చినుకు పడితే చిత్తడే అన్న చందంగా తయారైంది. దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. నిత్యం వేల సంఖ్యలో విద్యుత్ కార్యాలయానికి రైతులు విద్యుత్ స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల కొరకు వస్తుండంతో రోడ్డు బురదమయంగా ఉండడం వలన కాలుతీసి కాలు పెట్టలేని దుస్థితి నెలకొందని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలిక రోడ్డు మరామత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

## దుగ్గొండి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు

దుగ్గొండి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



దుగ్గొండి మండల విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వర్లు బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావ్యవస్థల అభివృద్ది కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా కృషి చేస్తామన్నారు. మండల పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు అజీద్, మండల ప్రధాన కార్యదర్శి పోలోజు భిక్షపతి కృతజ్ఞతలు తెలిపారు.

# దివ్యాంగుల శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**-మహదేవపూర్**

**ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక రెడ్డి**

*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ వర్మ ఆదేశాల మేరకు జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమాధికారి ఆధ్వర్యంలో జిల్లాలోని దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు ఏఎల్ఐయంసిఓ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉపకరణముల గుర్తింపు నిమిత్తం శిభిరాలను నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ రాధిక రెడ్డి దివ్యాంగుల శిభిరాలను సంబంధిత దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బుధవారం మహదేవపూర్ మండలకేంద్రంలో



నిర్వహించిన దివ్యాంగుల శిభిరానికి విశేష స్పందన లభించినట్లు వారు తెలిపారు. శిభిరంలో మహదేవపూర్, పలిమెల, మల్హర్‌రావు మండలాల నుండి శారీరక, మానసిక, వినికిడి లోపం అంద వికలాంగులకు వారి తల్లిదండ్రులు, బంధువుల సహాయంతో మొత్తం 140 మంది పాల్గొన్నట్లు వారు తెలిపారు. ఇందులో అర్హత కలిగిన వారికి పరికరాలు వచ్చిన పిదప అదే ప్రాంతంలో పరికరాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. శిభిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా త్రాగునీరు, భోజనం వసతి కల్పించారు. అదేవిధంగా నేడు మహముత్తారం, కాటారం మండలాలకు సంంధించిన దివ్యాంగులకు మహాముత్తారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శిభిరం నిర్వహించడం జరుగుతుందని, కావున సంబంధిత దివ్యాంగులు శిభిరానికి హజరై సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహదేవపూర్‌లో జరిగిన శిభిరంలో జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య, మాజీ ఎంపిపి బన్సోద రాణిబాయి-రామారావు, తహశీల్దార్ ప్రహ్లద్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, పలిమెల ఎంపిడిఓ శ్రీనివాస్, మహదేవపూర్ సిడిపిఓ రాధిక, మహదేవపూర్ సూపర్‌వైజర్‌లు, బిసీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎల్ఐయంసిఓ టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహముత్తారం

## టిపిటిఎఫ్ కాటారం మండల కమిటీ ఎన్నిక

**-అధ్యక్షులుగా బొల్లం రాజబాబు,**

**ప్రధాన కార్యదర్శిగా గండు రాజబాబు**

*కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*





కాటారం మండలకేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన టిపిటిఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో టిపిటిఎఫ్ కాటారం మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా టినిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బానోతు సేవానాయక్ వ్యవహరించారు. టిపిటిఎప్ కాటారం మండల అధ్యక్షులుగా బొల్లం సతీష్, ప్రధాన కార్యదర్శిగా గండు రాజబాబు, ఉపాధ్యక్షులుగా బి.సంపత్, ఎ.శ్రీలత, జిల్లా కౌన్సిలర్స్ జి.జయరాజు, గంట రాజబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, టిపిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతి రావు ప్రకటించారు.

## కాటమయ్య రక్ష కవచంపై గీత కార్మికులకు శిక్షణ

*మహముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఎక్సైజ్, బీసీ వేల్ఫేర్ శాఖల సమన్వయంతో కల్లు గీత కార్మికులకు ఉపయోగపడే కాటమయ్య రక్షా కవచం గురించి అవగాహన, శిక్షణ కార్యక్రమంలో కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు కాటారం ఎక్సైజ్ ఎసై బి.కిష్టయ్య



తెలిపారు. శిక్షణలో భాగంగా కాటారం ఎక్సైజ్ పరిధిలోని 5మండలాల్లోని 134మంది కల్లు గీత కార్మికులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కాటమయ్య కవచం ఉపయోగం గురించి శిక్షణ పొందిన వారి నుండి శిక్షన, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ బి.కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ రాంచందర్, కానిస్టేబుల్‌లు వెంకటరాజ్, కోటేశ్వర్, కాటమయ్య రక్షా కవచం ట్రైనర్స్ హెడ్ ట్రైనర్ జెశ్వంత్, తిరుపతి, అంజన్న, అశోక్, వెంకట్రాజం, కల్లుగీత కార్మికులు ధన్వాడ టిసిఎస్ అధ్యక్షులు చీటూరి లింగం గౌడ్, మార్క రవీందర్, కారెంగుల వెంకటరాజం, తదితరులు ఉన్నారు.

## టీచర్ల రేషనలైజేషన్ జీఓను ప్రభుత్వం ఉపసంహరించాలి

**-ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక టీచర్‌ను నియమించాలి**

**-ఎస్జీటి టీచర్లకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలి**

**-టిపిటిఎప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి**

*కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాటారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేశారు. ఈసమావేశానికి హజరైన టిపిటిఎఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ..ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల సర్దుబాటుకు సంబంధించి రేషనలైజేషన్ జీఓ 25ను విడుదల చేసింది. జీఓ పూర్తిగా అశాస్త్రీయమైనదని, 60మంది విద్యార్థులకు ఇద్దరు, 90మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఉండాలనేది జీఓ సారాంశం. ఇది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మూసివేసి ప్రయివేటు పరం చేయడం కుట్రలో భాగంగా విడుదల చేశారన్నారు. ఐదు తరగతులు ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులతో పాఠశాలను నిర్వహించడం వల్ల విద్యార్తులకు నాణ్యమైన విద్య ఎట్లా అందుతుంతో ప్రభుత్వం ఆలోచించాలని కోరారు. ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుని పోస్టును మంజూరు చేసి, ప్రతి తరగతికి ఒక టీచర్‌ను కేటియించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. 317జీఓ బాధితులకు వెంటనే న్యాయం చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాద్యాయుల వివిధ రకాల ఆర్థిక బిల్లులను, డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిఆర్సి నివేదికలను వెంటనే తెప్పించుకొని అమలుపరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఆర్టీ ద్వారా కొత్త టీచర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బానోతు సేవానాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడి జగపతి రావు, జిల్లా ఉపాధ్యక్షులు గండు రాజబాబు, ఆలేటి సాంభయ్య, మండల అధ్యక్షులు బొల్లం సతీష్, టిటిఎఫ్ నాయకులు గంట రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం..అధైర్యపడవద్దు

**-మంథని రాజేందర్ కుటుంబానికి బిజేపి నాయకుల పరామర్శ**

**-ఆర్థిక సాయం అందజేసిన సునీల్ రెడ్డి, నారాయణ రెడ్డి**

*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



అండగా ఉంటాం..అధైర్య పడవద్దని బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, బిజేపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి మంథని రాజేందర్ కుటుంబానికి భరోసా కల్పించారు. ఇటీవల గుండెపోటుతో మహదేవపూర్ మండలకేంద్రానికి చెందిన బిజేపి నాయకులు మంథని రాజేందర్ హఠాన్మారణం చెందారు. కాగా బుధవారం స్థానిక నాయకులతో కలిసి సునీల్ రెడ్డి, నారాయణ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, మంథని రాజేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, భరోసా కల్పించారు. అనంతరం ఆర్థిక సహయం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఒక మంచి నాయకున్ని పార్టీ కోల్పోయిందని, పార్టీకి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వారివెంట మంథని నియోజకవర్గ కన్వీనర్ మల్క మోహన్ రావు, మహదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ అధ్యక్షులు శ్రీమాన్, దుర్గం తిరుపతి, ఐలయ్య యాదవ్, కొక్కుల శ్రీనివాస్, మనోజ్ తదితరులు ఉన్నారు.

## పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

*కాటారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



తెలుగు విశ్వ విద్యాలయంకు పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలని కేబినేట్ నిర్ణయంలో పేరు మార్పును తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని జిల్లా ఆర్యవైశ్య మహసభ ఇచ్చిన పిలుపు మేరకు కాటారం మండల ఆర్యవైశ్యులు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌ని కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. పొట్టి శ్రీరాములు ఏరాష్ట్రానికి ఏప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని, దేశం గర్వించదగ్గ నాయకుడని, భాష ప్రయుక్త రాష్ట్రాలకు ఆధ్యుడు స్వాతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొని మహత్మా గాంధీ ప్రశంసలందుకున్న గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆర్యవైశ్యులు పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీల కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరును తీసివేస్తూ సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆర్యవైశ్య మహసభ అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, మండల శాఖ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, కోశాధికారి కముటాల రవీందర్, ఎంఎల్ఎన్ మూర్తి, బచ్చు ప్రకాష్, అల్లాడి శ్రీనివాస్, కలికోట శ్రీనివాస్, దారం నగేష్ కుమార్, మద్ది కమల మనోహర్‌లు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు

*మహముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



పిఆర్‌టియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగిన ఎన్నికలలో మహముత్తారం మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు చోటు లభించింది. స్థంభంపల్లి నుండి ఎండి.సుల్తాన్ పాషా జిల్లా కార్యదర్శిగా, జడ్పీహెచ్ఎస్ ములుగుపల్లి నుండి దాసరి రాజేంద్రప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా, జడ్పీహెచ్ఎస్ మహముత్తారం నుండి జాటోత్ రాంసింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, ఎంపిపిఎస్ మీనాజీపేట నుండి సంతోష్ బాబు జిల్లా కార్యదర్శిగా, జడ్పీహెచ్ఎస్ మీనాజీపేట నుండి రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగురి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్‌కు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్వులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా కలిగి ఉండాలి

**-టిజిబి మహముత్తారం మేనేజర్ సంతోష్**

**-మహముత్తారంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన**

*మహముత్తారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహముత్తాం శాఖ మేనేజర్ సంతోష్ అన్నారు. బుధవారం మహముత్తారం మండలకేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాజాత బృందం చేత మ్యాజిక్ షో నిర్వహిస్తూ బ్యాంకు ఖాతాదారులకు కలుగు ప్రయోజనాలు, పథకాల గురించి వివరించారు. ఈసందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహముత్తారం శాఖ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని అలాగే సామాజిక భద్రత పథకాలు అయిన పిఎంఎస్‌బివై, పిఎంజేజేబివై, ఏపివై లాంటి పథకాలు అందరూ కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కళాజాత బృందం విజయ్, సిఎఫ్ఎల్ కౌన్సిలర్‌లు బాలకృష్ణ, రాజేష్, సిఎస్‌పిలు రమాకాంత్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మాలల కళ్యాణపరిచయ వేదిక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేలు

ప్రభాతవార్త-సుబేదారి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ హంటర్ రోడ్డు, న్యూ శాయంపేటలో నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని పూజ చేశారు.ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు వెళ్తుంది.మాల పరిచయ వేదిక భవన అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి నిధులని కేటాయిస్తామని తెలిపారు.అందరు ఒకే చోట కలుసుకునే ఇలాంటి కమ్యూనిటీ భవనాలు నిర్మాణానికి ప్రభుత్వ సహాయ సహకారం ఉంటాయని పేర్కొన్నారు.భవన పరిసర ప్రాంతాల్లో ఉన్న భయానక పరిస్థితిలపై అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా మాలపెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని సన్మానించారు.ఈ కార్యక్రమంలోస్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రోహిణి హాస్పిటల్ పున:ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

ప్రభాతవార్త-సుబేదారి:



హనుమకొండ పట్టణంలోని రోహిణి దావాఖాన సుందరికరణ అనంతరం ఏర్పాటు చేసిన పున:ప్రారంభంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు.33ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న రోహిణి యాజమానాన్ని అభినందించారు.వైద్యావృత్తితో పాటు చాలా మందికి ఉపాధి కల్పించడం హర్షనీయమన్నారు.రోహిణి సేవలు పేద,మధ్యతరగతి ప్రజలకి మెరుగైన వైద్యంతో అందుబాటులో ఉండాలని కోరారు.చిన్నతనంలో రోహిణి దావఖనతో ఎమ్మెల్యేకి ఉన్న అనుబంధాన్ని వ్యక్త పరిచారు.ఈ కార్యక్రమంలో రోహిణి హాస్పిటల్ చైర్మన్ బుచ్చిరెడ్డి ,సూపరండేట్ సుధాకర్ రెడ్డి, ఎండి క్రాంతి రావు,మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వాహన మరమ్మత్తులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-బాలసముద్రం:

హనుమకొండలోని బాలసముద్రంలోని ఉన్న మున్సిపాలిటీ వాహన మరమ్మత్తులు ట్రాన్స్ఫర్ షెడ్‌లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మేయర్ గుండు సుధారాణి పరిశీలించారు.మంగళవారం జరిగిన సర్వసభ్య సమవేశంలో జరిగిన అంశాలను క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే పరిశీలించారు.మరమ్మత్తుల కోసం ఆగిఉన్న వాహనాలను ఎమ్మెల్యే పరిశీలించారు.చిన్నచిన్న వాహనాల ద్వారా సేకరించిన చెత్తను షెడ్ నుంచి భారీ వాహనాలకు తరలించే క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలకి ఇబ్బంది కలుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.మరమ్మత్తు కోసం ఉండే వాహనాలకు వీలైనంతా త్వరగా మరమ్మత్తులు జరిపి విధులకు పంపించాలని కార్మికులకు తెలిపారు.



## క్యాన్సర్ స్టెమ్ సెల్స్‌పైన పరిశోధన అవసరం

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :



క్యాన్సర్ స్టెమ్ సెల్స్‌పైన పరిశోధన అవసరం అని డా. గత కె. వేముగంటి, యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఆచార్యులు అన్నారు. విశ్వవిద్యాలయ జంతు శాస్త్ర విభాగంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ అనిమల్ సైన్సెస్ పై రెండు రోజుల జాతీయ సదస్సులో యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన డా.గీతా వేముగంటి క్యాన్సర్ స్టెమ్ సెల్స్‌పై కీలకోపన్యాసం చేశారు. ఈసందర్భంగా డా.గీతా మాట్లాడుతూ సాధారణ కణాలు ఉత్పరివర్తనం చెందడం వలన అవి కేన్సర్ కణాలుగా మారుతాయని, ఇలాంటి కణాలు శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాప్తి చెంది క్యాన్సర్ చివరి దశలో ప్రాణాపాయ స్థితి సంభవిస్తుందని అన్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన మూల కణాలపై పరిశోధనలు అవసరం అని ఇటువంటి పరిశోధన ఫలితాలే అనేక రకాల వ్యాధులకు ఔషధాలను సమకూర్చే వీలుంటుందని అన్నారు. జాతీయ సెమినార్‌ను ప్రారంభించిన ముఖ్య అతిథి కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ బయో టెక్నాలజీ రంగంలో దేశం ముందుకు పోతుందని, విద్యార్థులకు వీటిపట్ల అవగాహన కల్పించడానికి రెండురోజు జాతీయ సెమినార్ ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో జువాలజీ విభాగ అధిపతి ప్రొ.శమిత, విభాగ ఆచార్యులు ప్రొ.వెంకయ్య, నారాయణ, డా ఇస్తారి కలిసి సెమినార్‌కు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను విడుదల చేశారు.

## మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :



మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని వరంగల్ సెంట్రల్‌జోన్ డీసీపీ షేక్ సలీమా అన్నారు. కేయూ మహిళా ఇంజనీరింగ్‌కాలేజ్ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కేయూ సెనెట్ హాల్‌లో కళాశాల ప్రిన్సిపాల్ కె.భిక్షాలు అధ్యక్షతన నిర్వహించగా, మహిళా ఇంజనీరింగ్ కాలేజీ ఆవిర్భావ దినోత్సవ వేడకలను పురస్కరించుకుని ప్రత్యేక అతిథిగా హాజరై విద్యార్థినిలనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థినులు బాగా చదువుకొని ఆర్థిక స్వాతంత్ర ను పెంపొందించుకోవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. షీ టీంలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రత్యేక అతిథి వరంగల్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ డా.ఎస్.నాగవాణి మాట్లాడుతూ చదువుతోపాటు తమ యొక్క వ్యక్తిగత రక్షణ సమాజంపట్ల అవగాహన కలిగి ఉండి మంచి గుర్తింపు తెచ్చుకొని ఎంచుకున్న రంగాలలో మంచిపేరు తెచ్చుకోవాలని, కళాశాల కీర్తిని, యూనివర్శిటీ ప్రతిష్టను ప్రపంచ నలుమూలల చాటాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు అధ్యక్షత ప్రసంగంలో తెలంగాణలో మొదటి మహిలా ఇంజనీరింగ్ కళాశాలగా 2013లో ఏర్పాటు చేసిన కళాశాల అంచెలంచెలుగా ఎదగుతూ ప్రైవేటు ఇంజనీరంగ్ కళాశాలతో పోటీపడడంలో ముందువరుసలో ఉందన్నారు. పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ విద్యార్థినిలు చక్కగా చదువుకుని తమ జీవితాలను తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో డా.ఎన్.సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, బి.కిరణ్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన క్రీడా సాంస్కృతిక పోటీ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పూర్తి చేయాలి

చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ప్రజలు ఘనంగా జరుపుకోవాలని, ఇందుకోసం అధికారులు ఏర్పాట్లను పూర్తి చేయాలని డిపిఓ నారాయణ రావు డిఎల్పీఓ వీరభద్రయ్యలు అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఎండిపిఓ రామకృష్ణ అధ్యక్షతన చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల మండలాల పంచాయతీ కార్యదర్శుల, కారోబర్లతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డిపిఓ, డిఎల్పీఓలు హాజరై మాట్లాడారు. నూరుశాతం ఇంటి, నల్ల పనులను వసూలు చేయాలని కోరారు. గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలను నిత్యం చేపట్టాలని కోరారు. సమావేశంలో ఎంపిఓ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, కారోబర్లు పాల్గొన్నారు.




## స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్

పర్వతగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం కలెక్టర్ సత్య శారదా మరియు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిపిఓ రామ్‌రెడ్డి డిఆర్‌డిఓ కౌసల్యదేవి ప్రత్యేక అధికారి నీరజ మండలంలోని కల్లెడ గ్రామంలో జరుగుతున్న స్వచ్ఛత ఈ ప్రోగ్రాంకు విచ్చేసి గ్రామంలోని పటము ద్వారా అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించారు మరియు తడి పొడి చెత్త సేకరణ విధానాలను మ్యాప్ ద్వారా వివరించారు.తదుపరి పాలనాధికారిచే మొక్కలను నాటించారు.గ్రామంలో ప్లాస్టిక్ నివారణపై స్టీల్ బ్యాంకును ఏర్పాటు చేసిన విషయం చూపించడం జరిగింది.ప్రజలను మోటివేషన్ చేయుటరై సెల్ఫీ ప్యాంటును సందర్శించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చుటకు సంతకాల సేకరణలో సంతకం చేయడంజరిగింది.తదుపరి గ్రామపంచాయతీ సిబ్బందిని స్వచ్ఛ సైనికులుగా అభివర్ణిస్తూ ఘనంగా సన్మానించారు.తదుపరి స్వచ్ఛత గురించి స్కూల్ పిల్లలచే వ్యారచన పోటీలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.గ్రామసభలో మహిళా సంఘం సభ్యురాలు గ్రామ ప్రజలను ఉద్దేశించి స్వచ్ఛత హి సేవ ప్రోగ్రాంలో తీసుకొని చర్యల గురించి వివరించారు.

## ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలి

### -టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లి మున్సిపలన పరిధిలోని జంగేడు ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించడం జరిగిందని, సమావేశానికి హజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి, జిల్లా అధ్యక్షుడు బానోత్ సేవా నాయక్ మాట్లాడుతూ..కోర్టు పరిధిలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీసులను వెంటనే రూపొందించి, ఎంఈఓ జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్‌ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్జీటీ ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సమావేశ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి డిఇడితో పాటు బిఈడి అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయుల కూడా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్థిక శాఖ వద్ద పెండింగ్లఓ ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 317జీఓలో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు మరియు స్పౌజ్ కేటగిరి ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశాల్లో టిపిటిఎఫన నాయకులు ఆలేటి సాంభయ్, మంగ సదానందం, రాజేందర్, జంపయ్య, అపర్ణ, కిరణ్మయి, తదితర టీచర్లు పాల్గొన్నారు.



# అసలే పనులు ఆలస్యం

మళ్లీ అర్ధాంతరంగా నిలిపివేత
అసంపూర్తిగా నిలిచిపోయిన వంతెన పనులు
బోదర వాగు వంతెన పనులు నిలిచిపోవడంతో
ఇబ్బందుల్లో ములుగు, భూపాలపల్లి జిల్లాల ప్రజలు





**ములుగు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా బోదర వాగు వంతెన పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీనితో లోతట్టు గ్రామాలతో పాటు భూపాలపల్లి జిల్లాకు వెళ్లే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. లక్ష్మీదేవిపేట, బుర్గుపేట గ్రామాల మధ్య ఉన్న మారేడు గొండ చెరువు మత్తడి వరద నీరు తో బోదర వాగు లో లెవల్ వంతెన ఉప్పొంగి ప్రవహించడంతో ప్రతి సంవత్సరం ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవు తున్నారు. ఈ నేపథ్యంలో అప్పటి మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1 కోటి 15 లక్షలు మంజూరు చేసింది. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడం, బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రజల అభ్యర్థన మేరకు మంత్రి సీతక్క పనులు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని 16 మార్చి 2024లో ఫౌండేషన్ స్టోన్ వేసింది. వెంటనే పనులు చేపట్టాల్సిన కాంట్రాక్టర్ పనులు ఆలస్యంగా చేపట్టారు. ఇంతలో వర్షాకాలం ప్రారంభం కావడం వర్షాలు కురవడం ప్రారంభమయ్యాయి. దీనితో టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ మరి కొంత మందికి సబ్ కాంట్రాక్ట్ కు ఇవ్వడంతో వారు పనులు ప్రారంభించారు. ప్రజలు, వాహనాలు పోయేందుకు బై పాస్ రోడ్డును ప్రక్కన ఏర్పాటు చేసి పనులు ప్రారంభించారు. ప్రస్తుతం వంతెన పనులు మిడిల్ పిల్లర్లు వేసి స్లాబ్ లెవల్‌లో వదిలి వేశారు. పనులు చేపట్టే సిబ్బంది అక్కడి నుండి పనులు చేసే మిషనరీని తీసుకొని వెళ్లిపోయారు. సుమారు నెల రోజులుగా పనులు ఆగి పోయాయి. అసలే వర్షాకాలం అయినందున పనులు ముందస్తుగా చేపట్టాల్సిన కాంట్రాక్టర్ ఆలస్యంగా చేపట్టడమే గాక పనులను అర్ధాంతరంగా అసంపూర్తిగా వదిలి వేశారు. సైడ్‌కు వేసిన బైపాస్ రోడ్డు వర్షపు నీటి కోతకు గురికావడంతో వచ్చి పోయే వాహనాలు స్లిప్ అవుతుండటంతో ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.




## కమీషనర్ ఆదేశాలను పక్కనపెట్టిన డీడీ

ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ పిలుపు
ఉపాధ్యాయులు ధర్నాను విజయవంతం చేయాలి
టిఆర్‌టిఎఫ్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్
ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్



**ములుగు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నిర్వహించతలపెట్టిన ధర్నాను విజయ వంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు నిచ్చింది. ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలను సందర్శించి ధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఏటూరునాగారం ఐటిడిఏ ఎదుట ఈ నెల 28న చేపట్టే ధర్నా లో గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక ఉపాధ్యాయుడు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా టిఆర్‌టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ మాట్లాడుతూ ఏటీఎఫ్ ఉపాధ్యాయ ఆన్‌లైన్ విధానంలో కౌన్సిలింగ్ జరిగినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలు, అధికారుల తప్పిదాల వలన సాధారణ బదిలీలు, పదోన్నతుల్లో గిరిజన ఉపాధ్యాయులకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన చెందారు. పలు అనుమానాలపై రాష్ట్ర రాజధాని లోని గిరిజన సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయంకి లేఖ రాసి అక్కడ వారు క్లారిఫికేషన్ ఇచ్చినప్పటికీ ఇంత వరకు ఆచరణలో పెట్టకపోవడాన్ని వివిధ సంఘాల ఉపాధ్యాయులు తప్పు పడుతున్నారని ఆయన తెలిపారు. కమీషనర్ కార్యాలయం ఆదేశాలను పక్కన పెట్టి డిడిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు మైపతి సంతోష్, ఏహెచ్ఎస్ బుర్గుపేట ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, జవహర్ లాల్, రాజు, దయాకర్, జానూ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సమస్యల పరిష్కారమే సిపిఎం పార్టీ లక్ష్యం

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు సూడి కృష్ణారెడ్డి




**గోవిందరావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** పేద ప్రజలు నిత్యం స్థానికంగా ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యల పరిష్కారమే సిపిఎం పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు సూడికృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో కొండ్రెడ్డి చెన్నారెడ్డి కళ్యాణ మండపంలో సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిపిఎం పార్టీ కళ్యాణ మండపంలో సీతారాం ఏచూరి ప్రాంగణంలో సిపిఎం పార్టీ పసర గ్రామ మహాసభ సమావేశం జిట్టబోయిన రమేష్ కందుల రాజేశ్వరిల అధ్యక్షతన జరిగింది. ముందుగా సిపిఎం సీనియర్ నాయకులు అంబాల పోషాలు జెండా ఆవిష్కరించి అమరవీరులకు లాల్ సలాం తెలిపారు. గ్రామ కమిటీ కార్యదర్శి కడారి నాగరాజు నివేదిక చదివి వినిపించారు. ఈ మహా సమావేశానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు ప్రధానంగా గ్రామంలో అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, త్రాగునీటి సమస్యలను స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో రక్షిత త్రాగునీటిని ప్రజలకు సిపిఎం పార్టీ అందిస్తే తర్వాత వచ్చిన పంచాయతీ సర్పంచ్ దాన్ని పూర్తిగా కాలరాశి ఆచరణలో పెట్టకుండా తొలగించడం జరిగిందన్నారు. మండలంలోని ఇతర పంచాయితీలను పోల్చుకుంటే జనాభా ప్రతిపాదికన జరగవలసిన అభివృద్ధి జరగకపోవడానికి కారణం ఎవరు అనేది ప్రజలకు తెలుసని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా ఆరోగ్యం కుంటుపడి ప్రజలు విషజ్వరాల భారినపడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం పార్టీ ప్రశ్నించడమే కాకుండా అందుకు అవసరమైన సహకారం అందించేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలవల్ల డ్రైనేజ్ వ్యవస్థ అంతా బురద భయం అయి వీధులు నడవడానికి వీలు లేని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ఇతర పంచాయతీలలో రహదారులన్నీ సిసి రహదారులుగా మారుతుంటే అవసరాలు ఎందుకు వెనుకబడి ఉన్నాము అనే ప్రశ్న ఉత్పన్నం కావాలని అందుకు సమాధానం పనిచేసేవారు లేనందు వల్లే అభివృద్ధి ఆగిపోయిందనేది సత్యమని అన్నారు. ఇప్పటికైనా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పనిచేసే వారిని అభివృద్ధి కోరుకునే వారిని ఆదరించాలని సభాముఖంగా కోరుకుంటున్నారని అన్నారు. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఇచ్చిన కాలిని తప్ప ఇప్పటివరకు ప్రభుత్వం ఇండ్లు గాని ఇండ్ల స్థలాలుకానీ ఇవ్వలేదని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు పిల్లలు పెరిగి పెద్దవారై పెళ్లిళ్ళు చేసుకొని పిల్లాపాపలతో అప్పటి ఇళ్ళల్లోనే కాపురాలు చేస్తున్నారని అన్నారు. అధికారం చేతిలో ఉన్న ప్రభుత్వాలు ఇప్పటివరకు ఇండ్లు ఇండ్ల స్థలాల సమస్యలు పరిష్కరించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ భూములు ఉన్న సమస్యను పట్టించుకోకుండా ఒట్టికే పరిమితం అయ్యారని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలో 570 మందికి నివాస స్థలాలను పంచడం జరిగిందని వీరికి పక్కా ఇల్ల స్థలాలకు పట్టాలు వచ్చేవరకు ఈ ఉద్యమం ఆగదని మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ముందుకు ముందు కూడా అనేక ప్రజా సమస్యలపై పరిష్కారం కొరకై అలుపెరుగని పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొదిల్లా చిట్టిబాబు, బి.రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, గొంది రాజేష్, అంబాల పోశాలు, సోమ మల్లారెడ్డి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, యానాల ధర్మారెడ్డి, సామచంద్రా రెడ్డి, సప్పిడి ఆదిరెడ్డి, పల్లపు రాజు, అంబాల మురళి, పిట్టల అరుణ్, కందుల రాజేశ్వరి, కారం రజిత, మంచాల కవిత, సువర్ణ, పాయం శారదలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త :*



ఈనెల 27న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోవిందరావుపేట మండల ఉద్యమకారుల అధ్యక్షుడు మిడుదల వెంకన్న అన్నారు. మండలంలోని ఉద్యమకారులంతా హైదరాబాదులో హాజరు కావలస్సిందిగా మండల అధ్యక్షుడు మేడిదల వెంకన్న కోరారు. ఈ సందర్భంగా మేదుదుల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారుల అభ్యున్నతికి కృషి చేసే విధంగా 6 గారంటీల్లో భాగంగా మ్యానిఫెస్టోలో తెలంగాణ ఉద్యమాకారులకు 250 గజాల భూమితో పాటు అనేక మైనటువంటి పథకాలలో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది దానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అదేవిధంగా ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆరు సంవత్సరాల కాలం పూర్తి చేస్తున్న సందర్భంగా ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ దుద్దిల శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరాం, చాలా ప్రముఖమైన వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరు కాబోతున్నారు. కావున జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి తెలంగాణ ఉద్యమకారులు తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాం.

## ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండల కేంద్రంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని బుధవారం నాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం జిల్లా అధ్యక్షులు చింత వినోదర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని కేక్ కట్‌చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, అదేవిధంగా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్ డిఐఒ డాక్టర్ శ్రీకాంత్ పిఒఎంసిహెచ్, డాక్టర్ చంద్రకాంత్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ వైద్యాధికారులు వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, ఫార్మసిస్టుల యొక్క ఆవశ్యకతను మరియు వారి యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. అదేవిధంగా వారి యొక్క సేవలను ప్రజలకు ఎల్లవేళలా అందించాలని సూచిస్తూ వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని అందించడం జరిగింది. జిల్లాలోని ప్రతి పీహెచ్సీ లలోని ఫార్మసిస్టుల సంఘం జనరల్ సెక్రెటరీ కుంజ శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. హిమ కిరణ్, ట్రెజరర్ పి. సంధ్యారాణి, జాయింట్ సెక్రెటరీ మోకాల స్వామి జాయింట్ సెక్రెటరీ సిద్ధబోయిన వెంకటేష్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును కొనసాగించాలి

**ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి**

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యదావిధిగా కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ ఆదేశానుసారం ఏటూర్‌నాగారంలో జరిగిన కార్యక్రమంలో ములుగుజిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బుధవారం రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ నాయకులు మాట్లాడుతూ గత నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుకు బదులుగా, సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టాలని కమ్యునిస్టు పార్టీ కోరిక మేరకు పేరు మార్పుకు అన్ని రాజకీయ పార్టీలు అంగీకరిస్తే పేరు మార్పు చేయగలమని ప్రకటించడాన్ని యావత్ ఆరక్యవైశ్యులు ఖండిస్తున్నారని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం. కానీ ప్రతాపరెడ్డిని గౌవరించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం బావ్యం కాదని ఈ సందర్భంగా వారు అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ దీక్ష చేసి ఆత్మ బలిదానం గావించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు బొల్నా ని గౌరీ శంకర్, అవోప రాష్ట్ర నాయకులు మడుగూరి నాగేశ్వరరావు, ములుగు జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా నాయకులు బచ్చు సత్యనారాయణ, ఎలగందుల మాధవ్, నూకా ప్రభాకర్, మరియు బచ్చు సతీష్, అనంతుల కృష్ణమూర్తి, మడుగూరి ప్రసాద్, గంజి రమేష్, గుంత రమేష్, సిరిపురం చంద్రశేఖర్ , బచ్చు చంద్ర శేఖర్, అమర సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# విధ్యాశాఖ అధికారిగా పోడెం మేనక

**ఉపాధ్యాయ సంఘాల సన్మానం**



**మంగపేట సెప్టెంబర్25, ప్రభాతవార్త** మంగపేట మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన పోడెం మేనక మంగపేట ఇంచార్జి విధ్యాశాఖ అధికారిగా బుధవారం భాద్యతలు చేపట్టారు. ఆమె మంగపేట మండల కేంద్రంలో ఉన్న జెడ్పీ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. మంగపేటకు ఇంచార్జి ఎంఇఓగా మేనకను నియమించడంతో ఆమె ఎంఇఓ కార్యాలయంలో భాద్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంచార్జి ఎంఇఓగా నియమించినందుకు పైఅధికారులకు కృతజ్ఞలు తెలిపారు. ఎమ్మార్సీ సిబ్బంది ఆమెకు పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు. అదే విధంగా మండలంలోని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తిమ్మంపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుకనక సత్యనారాయణ, పీఆర్టీ చందా భద్రయ్య, అధ్యక్షులు మద్దెల నాగేశ్వర్‌రావు, గుండు పురుషోత్తమ్, జాటోతు సురేష్ నాయక్ ఎన్.రాంబాబు, విష్ణుమూర్తి, నాగభూషణం అనిన సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

**సమయ పాలన పాటించని, నిబంధనలు పాటించని ఉపాధ్యాయులపై చర్యలు ఉంటాయా?**

ములుగు జిల్లాలో మారుమూల మండలమైన మంగపేటలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న కొందరి ఉపాధ్యాయుల తీరుపై అనేక ఆరోపనలు ఉన్నాయి. వారు ఎక్కువ సమయాన్ని రాజకీయాలకు, విలా సాలకు, ఇతర వ్యాపారాలు చేసు కోవడంపై దృష్టి సారిస్తున్నారని ఇతర అనేక విషయాలు బట్టబయలైనా ఇప్పటి వరకు విచారణ జరిపించి తూతూ మంత్రంగానే పైఅధికారులు వ్యవహరించారు. నూతన ఇంచార్జి ఎంఇఓగా భాద్యతలు చేపట్టిన మేనక వారిపై ఏవిధంగా వ్యవహరిస్తారనేది వేచి చూడాల్సి ఉంది. మారుమూల గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటున్న వారు చేతిలో డబ్బులు లేకున్నా ఇంటి పక్కనే ప్రభుత్వ పాఠశాల ఉన్నా వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పిల్లలను సుదూర ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారంటే ఆగ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయులు చెప్తున్న చదువుపై నమ్మకం లేకనే అనేది స్పంష్టంగా కన్పిస్తుంది. కొందరు ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలలకు రాక పోవడం, కొందరు ఉపాధ్యాయులు మధ్యం సేవించి విధులకు రావడం, కొందరు ఉపాధ్యాయులు విధ్యార్థులనే చదువుకోమని నిద్ర పోవడం లాంటి పనులు చేస్తూ దొరికి పోయారు. వీరందరూ పెద్ద పెద్ద చదువులు చదువుకుని ట్రైనింగ్ తీసుకుని వారికి నిర్వహించిన పరీక్షల్లో పాసై తెలివిగల వారె ప్రభుత్వ ఉద్యోగం సంపాందించి లక్షల్లో జీతాలు తీసుకుని వారు పాఠశాలల్లో చేసేది ఏమిటంటే అది ప్రశ్నార్ధకమే. ఈవిధంగా వ్యవహరించడం విధ్యార్థుల భవిష్యత్ నాశనమవుతుంది. ఉపాధ్యాయులు తీసుకుంటున్న జీతానికి న్యాయం చేయాలని అదే విధంగా విధ్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించాలని, నిధుల్లో నిర్ల్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై తక్షణ చర్యలు తీసుకుంటే ఇటు వంటి సంఘటనలు పునరావృతం కావు అని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

# గ్రామస్తులు, ప్రయాణికులపై కోతుల దాడి ...!

**ప్రతి రోజు ఇదే దుర్ఘటన**
**భయాందోళనలో ప్రజలు**
**నార్లాపురంలో కోతుల బీభత్స వ దుర్ఘటనలు**
**కోతుల నుండి కాపాడాలని పోలీసులు, పంచాయతీ అధికారులకు వినతి**
**చావుబ్రతుకుల మధ్యలో క్షతగాత్రులు**

*మేడారం, సెప్టెంబర్ 24,ప్రభాతవార్త :*



మండలంలో కోతుల బెడద రోజు రోజుకు పెరిగిపోతోంది. తాడ్వాయి, కాటాపురం, క్రాస్ రోడ్డు, రామాలయ వీధిలో గ్రామస్తులను ఈ కోతులు భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. తాజాగా నార్లాపురంలో రోడ్డు వెంబడి వెళ్లే ప్రయాణికులు, గ్రామస్తులపై పడి దాడికి పాల్పడుతున్నాయి. నార్లాపురంలో ఇద్దరు మహిళల మీదపడి దాడి చేశాయి. గోపాలపురం గ్రామానికి చెందిన మణెమ్మ అనే వృద్దురాలిపై దాడి చేయగా వీపు భాగమంగా నోటితో కరిసేటప్పటికీ రక్తస్రావం అధికంగా జరిగింది. ఇదిలా ఉండగా మరో మహిళపై దాడి చేశాయి. సామాగ్రిని కొనుక్కొని వెళ్తున్న క్రమంలో సామాగ్రి ఉన్న కవర్‌ను చూసి మీదకు దూకాయి. దూరంగా కవర్ విసరడంతో ఎడమ దొక్కలో కరిసి తీవ్రంగా గాయపరిచింది. ఇద్దరు మహిళలు కేకలు వేస్తూ స్పృహ కోల్పోయారు. దుకాణదారులు ప్రయాణికులు, కట్టెలు పట్టుకొని ఆరుస్తూ కోతులను గెదిమారు. ఊరవతలకి వెళ్లగొట్టారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కోతుల బెడదను భరించలేక పోతున్నామన్నారు. వారం రోజులలో ప్రయాణికులను, గ్రామస్తులను కరిచి గాయవరున్నన్నాయన్నారు. పోలీసు అధికారులు కానీ, గ్రామ పంచాయతీ అధికారులు కానీ పట్టించుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోతుల దాడిలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించారు . నార్లాపురంలో ఇళ్ల నుండి బయలకు వెళ్లాలంటే భయపడుతున్నామని అంటున్నారు. కోతుల బెడద నుండి మమ్ముల్ని కాపాడాలని కోరుతున్నారు.

**ఏటూర్‌నాగారం వార్త**

# ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా బాత్‌రూమ్‌లు, మరుగుదొడ్లు

**ఇష్టానుశారంగా తిరుగుతున్న విద్యార్థులు**
**వార్డెన్‌పై చర్యలు చేపట్టాలి**
**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి**




**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** టూర్‌నాగారం మండల కేంద్రంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌లో అపరిశుభ్రంగా బాత్ రూమ్‌లు, మరుగు దొడ్లు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భారత విద్యార్థి పెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఎస్సీ హెల్పర్ జిల్లా అ ధికారి లక్ష్మణ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎ స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి మాట్లా డుతూ ఎస్సీ బాయ్స్ హాస్టల్ నందు విద్యార్థులు రాత్రి సమయాల్లో ఇష్టానుసారంగా తిరుగుతున్నారని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వార్డెన్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు బయట తిరగడానికి వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రంజిత్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈవోగా కె. మల్లయ్య

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం మండల విద్యాశాఖ అధికారిగా కొయ్యడ మల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు నూతన ఎంఈవో మల్లయ్యకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో సీఆర్‌టియు సంఘనాయకులు, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు, మండల విద్యావనరుల సిబ్బంది, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అందరి సహాయ, సహకారాలతో ఉపాధ్యాయ సమస్యల సాధన కోసం కృషి చేద్దామని తెలియజేస్తూ భవిష్యత్‌లో మీ సహకారం అందించాలని కోరారు.

# పేదరికం కారణలపై సర్వేనిర్వహణ

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**ములుగు జిల్లాలోని తాడ్వాయి,కన్నాయిగూడెం మండలలలో పలు గ్రామల్లో పేదరికం కారణలపై సర్వే నిర్వహిస్తుమని కన్నాయిగూడెం మండల పిఒపి కోఆర్డినేటర్ యండి రఫి అన్నారు.ఈ సర్వేను పేదరిక నిర్మూలన సంస్థ( సెర్ప్)మరియు బంగ్లాదేశ్ రూరల్ అడ్వాన్స్ కమిటి ఇంటర్‌నేషనల్ గ్రాద్యువేషన్ అప్రోచ్ వారు సంయుక్తంగా ఏర్పాడి ప్రధాన్ సంస్థ ద్వారా పేదరికం కారణలపై సర్వేను నిర్వహిస్తున్నారని అన్నారు.బుధవారం బుట్టాయిగూడెం గ్రామపంచాయితీలో సమావేశం నిర్వహించి గ్రామంలో ఐదుగురు నీరు పేదలను,ఐదుగురు నిరుపేదలు కాని వారిని,ఇద్దరు వికలాంగులను ఈ సర్వే ద్వార గుర్తించి వారి యొక్క పేదరికానికి గల కారణలను,వారి యొక్క స్థితిగతులను,ఇంటింటికి తిరిగి సమగ్ర సమాచారం సేకరించారు.మండల కోఆర్డినేటర్ యండి రఫి మాట్లాడుతూ ఇప్పటి వరకు గుట్టాలగంగారం, చిట్యాల, భూపతిపూర్, లక్ష్మీపురం ముప్పనపల్లి బుట్టాయిగూడెం,గ్రామల్లో పేదరికం పై సర్వేనిర్వహించామని అన్నారు,అలాగే సర్వాయి గ్రామపంచాయతిలో గురువారం సర్వే చేపట్టానున్నాట్టు అయన లేలిపారు. ఈ కార్యక్రమంలో సిసి సుధిష్ణ, ఎనిమినేటర్ సర్వేయర్ కళావతి,శివజ్యోతి,విఓ విఓబి సమ్మక్క, సంగిత,విఓఎ కుమ్మరి వినోద,కుమ్మరి అమృత పాల్గోన్నారు.

# పామాయిల్ సాగుతో అధిక లాభాలు..

సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ఆయిల్‌పామ్ సాగులో రాష్ట్రంలో జనగామ జిల్లాకు ఐదవస్థానం

జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా









**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
దేశంలో వంటనూనెల వినియోగం రోజురోజుకు పెరిగిపోతుండడంపట్ల వంట నూనెల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పామాయిల్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ప్రపంచంలోనే అత్యధిక దిగుబడి ఇచ్చే నూనె గింజల పంటలలో ఆయిల్‌పామ్ ఒకటని తెలంగాణ ప్రభుత్వం గుర్తించి ఈ పంట సాగుచేసి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుందని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పేర్కొన్నారు. ఇందుకుగాను రైతులను డిమాండ్ ఉన్న పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఆయిల్‌పామ్ సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల సబ్సిడీలు ఇస్తు మొక్కల అందచేత నుంచి డ్రిప్ పరికరాలు, అంతరపంటల సాగు తదితర వాటికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయిల్‌పామ్ పంట సాగుతో 4 నుంచి 30ఏళ్ల వరకు నిరంతర ఆదాయం పొందవచ్చునన్నారు. చీడ పీడల బెడద ఉండదని, వేరుశనగ, పెసర, మినుము, నువ్వులు, పొద్దుతిరుగుడు తదితర అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చునన్నారు. అదేవిధంగా బ్యాంకులద్వారా రుణసాయం అందుతుందని తెలిపారు. 2024-25సంవత్సరానికి గాను 792 ఎకరాలకు డ్రిప్ పరికరాలకు పరిపాలన అనుమతులు ఇచ్చామని, 1225ఎకరాలకు గాను మొక్కల పంపిణీకి పరిపాలన మంజూరు చేయగా ఈ వార్షిక ప్రణాళికలో భాగంగా 875ఎకరాల్లో రైతులు మొక్కలను నాటారని తెలియచేశారు. 2023నుంచి ఇప్పటివరకు జిల్లాలో 6655ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలను నాటడంతో ఇప్పుడు జనగామ జిల్లా రాష్ట్రంలో ఐదవ స్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలియచేశారు. రాష్ట్ర ప్రభుత్వ కృషితో కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 5.5శాతం నుంచి 27.5శాతంకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో ఆయిల్‌పామ్ గెల ధర టన్నుకు రూ.16,500 పెరిగే అవకాశం ఉందని, ఇక పామాయిల్ రైతుకు మంచి ధర పలికి మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం, ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలుమార్గాల్లో కృషిచేస్తుందని, రైతులకు అధిక ధరలను అందించి రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలంటే ముడిపామ్ ఆయిలపై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామ్ ఆయిల్ రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా ఈనెల 13న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని పెంచుతూ ఉత్తర్వ్యులుజారీచేసినట్లు తెలిపారు. దీనివల్ల ప్రస్తుతం టన్నుకు రూ.14,392 ధర ఉండగా సుంకం పెంచడంతో టన్నుకు రూ.1500 నుంచి రూ.1700 వరకు పెరిగి రూ.16,500 ధర పలకనుంది. దీంతో ప్రభుత్వం రైతును అన్నిరంగాల్లో ఆదుకునేందుకు తీసుకుంటున్న చర్యలు ఫలిస్తూ రైతులకు మేలు జరగనున్నట్లు తెలియచేశారు.

**జిల్లాలో ఆయిల్‌ఫామ్‌సాగు వివరాలు..:**
2021 నుంచి 24వరకు జిల్లాలోని మండలాల వారీగా సాగుచేసిన మొత్తం ఆయిల్‌ఫామ్ వివరాలు ఇలా ఉన్నాయి. బచ్చన్నపేట లో 250మంది రైతులు 816.74ఎకరాలలో సాగుచేస్తుండగా, జనగామలో 203మంది రైతులు 657.82ఎకరాలు, నర్మెటలో 99మంది రైతులు 307.04ఎకరాలు, తరిగొప్పులలో 96మంది రైతులు 326.12ఎకరాలు, దేవరుప్పులలో 175మంది రైతులు 601.16ఎకరాలు, కొడకండ్లలో 82మంది రైతులు 345.16ఎకరాలు, పాలకుర్తిలో 215మంది రైతులు 715.86ఎకరాలు, లింగాలఘణపురంలో 202మంది రైతులు 694.95ఎకరాలు, చిల్పూరులో 76మంది రైతులు 333.05ఎకరాలు, రఘునాథపల్లిలో 237మంది రైతులు 852.36ఎకరాలు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో 160మంది రైతులు 525.97ఎకరాలు, జఫర్గడ్‌లో 159మంది రైతులు 479.49ఎకరాలలో మొత్తం 1954మంది రైతులు 6,655.72ఎకరాలలో పామ్ ఆయిల్‌పంటను సాగుచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. పాలకుర్తి మండలం ముత్తారం గ్రామానికి చెందిన అంతరావు, రామారావు, సుజాత 2021-22సంవత్సరంలో తమ 36ఎకరాల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటగా ప్రస్తుతం తోట వయసు 38నెలలు అని ఏప్రిల్ 2024నుంచి గెలలు కోయడం మొదలుపెట్టగా ఇప్పటివరకు పది దఫాల్లో 70టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. దీనిద్వారా ఇప్పటివరకు రూ.9,32,210ఆదాయం పొందినట్లు తెలిపారు. అదేవిధంగా నర్మెట మండలం హన్మంతాపూర్ గ్రామానికి చెందిన ఆల నారాయణ 2021-22సంవత్సరంలో పది ఎకరాల్లో ఆయిల్‌పామ్ మొక్కలు నాటగా ప్రస్తుతం తోట వయసు 34నెలలు, ఈ తోటలో గెలల కోతకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన వీర వణిత

విగ్రహ ఆవిష్కరణలో మంత్రి సీతక్క

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి, బావి తరాలకు స్ఫూర్తి దాయకమని తెలంగాణ పంచాయతీరాజ్‌శాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల కేంద్రంలోని వైజంక్షన్ నందు రజక సంఘం ఆధ్వర్యంలో కీ॥శే॥ చల్లగొడుగుల మల్లికాంబ, నర్సయ్య ఫౌండేషన్ వారి సౌజన్యంతో కీ॥ శే॥ చల్లగొడుగుల కిషోర్ జ్ఞాపకార్ధం ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంత్రి సీతక్క మరియు వరంగల్ శాసన మండలి సభ్యులు బసవ రాజు సారయ్యతో కలిసి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ తెలంగాణ పోరాటాల గడ్డ అని తెలంగాణ తెగువను ప్రపంచానికి ధీన వణిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ సమాజానికి వారు అందించిన సామాజిక ఉధ్యమ స్ఫూర్తి అభినందనీయమని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వణిత చాకలి ఐలమ్మ అని నేటి తరాలకు, భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తి దాయకమని కోనియాడారు. అనంతరం రజక సంఘం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను, ఎమ్మెల్సీ బసవ రాజు సారయ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రజక సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించిన కలెక్టర్

**పర్వతగిరి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంను బుధవారం కలెక్టర్ కలెక్టర్ సత్య శారదా మరియు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి డిపిఓ రామ్‌రెడ్డి డిఆర్‌డిఓ కౌసల్యదేవి, మిషన్ భగీరథ ఎస్‌ఈ సురేందర్, ప్రత్యేక అధికారి నీరజ ఈ ప్రోగ్రాంను ప్రారంభించారు. కలెక్టరన మాట్లాడుతూ ఈ 4రోజుల జరుగుచున్నటువంటి ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని గ్రామములో ఏ రిపేరు వర్క్ వచ్చినా తక్షణమే పరిష్కరించే విధంగా తయారు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఇఇ శ్రీనివాస్, ఎంపీడివో శంకర్, ఎంపీవో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈఎస్ అరుణ్‌కుమార్, హరీష్ పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్

**మహబూబాబాద్, సెప్టెంబర్25, ప్రభాతవార్త:**



జిల్లాలో ఈ నెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. బుధవారం ఎస్పి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను గుర్తించి ఇరు వర్గాలను పిలిపించి వారికి అవగాహన కల్పించాలన్నారు. చిన్నచిన్న కేసులతో జీవితాలను నాశనం చేసుకొవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడు కలసిమెలసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజామార్గమని వారికి అర్ధమయ్యే విధంగా తెలుపాలన్నారు. న్యాయ శాఖ అధికారులతో సమన్వయం ఎర్పర్చుకొని విధులు నిర్వహించాలని, జాతీయ లోక్ అదాలత్‌లో సాద్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలి

మహిళాశక్తి పథకం ద్వారా ఆర్థిక పురోగతి సాధించాలి

ఎంపీ కడియం కావ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
మహిళలు మహిళా శక్తిపథకంతో మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లు నెలకొకల్పి ఆర్థిక పురోగతి సాధించాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య 8వ వార్షిక మహాసభను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ కడియం కావ్య పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్ ఆధ్వర్యంలో గంగోత్రి సంఘం ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి క్యాంటిన్‌ను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషాతో కలిసి ఎంపీ కడియం కావ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రతీ మహిళ ఒక వ్యాపార వేత్త కావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సమాజంలో తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలన్నారు. మహిళలను సంఘటిత పరచి ఆర్థిక పురోగతి సాధించడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టి మైక్రో ఎంటర్‌ప్రైజెస్ ద్వారా విభిన్న యూనిట్లను అందిస్తున్నదని, అన్ని రంగాల్లో మహిళలు రాణించి ప్రగతి పథంలో దూసుకపోవాలన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మంచి నాణ్యతతో కూడిన ఆహారంతోపాటు రుచికరంగా కూడా భోజనం ఉండాలని క్యాంటిన్ వారికి కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులనే చేపట్టి మహిళలు ఆదాయం గడించాలన్నారు. ఇప్పటివరకు మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తూ జిల్లాలో అభివృద్ధి పథంలో కొనసాగుతూ సాధికారత సాధిస్తున్నారన్నారు. మహిళా సభ్యులందరు రుణాలు పొందేలా అధికారులు, మహిళా సంఘ సభ్యులు కృషి చేయాన్నారు. రుణాల రికవరీ పెరిగిందని, భవిష్యత్‌లో రికవరీ అనేపదం ఉండరాదన్నారు. రెండులక్షల రుణాలు పొందే మహిళలు ఐదులక్షల రుణాలు పొందేందుకు, అలాగే ఐదులక్షలు రుణాలు పొందే వారు పదిలక్షలు పొందేవిధంగా ముందుకు రావాలన్నారు. జిల్లాలోని మహిళా సంఘాలు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు యూనిఫామ్‌కుట్టించే పనులు చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. ఈసందర్భంగా డీఆర్‌డీఓ అధికారులు అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీఆర్‌డీవో వసంత, జడ్పీ సీఈవో సరిత, జిల్లా అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతం..

### తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్ గిరిధర్ గోపాల్
### కోటగుళ్లలో కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త
కాకతీయులు నిర్మించిన కోటగుళ్లు శిల్ప సంపద ఎంతో అద్భుతంగా ఉందని తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్ గిరిధర గోపాల్ అన్నారు. బుధవారం ఆయన వారి సతీమణి జానకి, కుమారుడు, కోడలు ఫణిరాజ కశ్యప్, శ్రావనిలతో కలిసి కోటగుళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈప్రాంతంలో ఎంతో కాలం పని చేశానని ఐటిడిఏ పిఓగా, ఇంచార్జ్ సబ్ కలెక్టర్గఆ ఎంతో అనుబంధం ఉందన్నారు. మేడారం రెండు జాతరలకు ఐటిడిఏ పిఓగా బాధ్యతలు నిర్వర్తించానన్నారు. ఈసమయంలో కోటగుళ్లకు రాలేకపోయానని చాలాకాలం తర్వాత కోటగుళ్లను సందర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కోటగుళ్లు శిల్ప సంపద రామప్పను పోలిన విధంగా ఉందని కాకతీయులు ఈఆలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని అన్నారు. మరోసారి కుటుంబ సమేతంగా కోటగుళ్లను సందర్శిస్తానని గోపాల్ అన్నారు. కోటగుళ్లు చరిత్రను సీనీయర్ జర్నలిస్టు తాళ్లపల్లి యాదగిరి గౌడ్ వారికి వివరించారు. అనంతరం కోటగుల్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానింగా అర్చకులు నాగరాజు వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. వారివెంట పంచాయతీ కార్యదర్శి విజేందర్, రెవెన్యూ ఆర్ఐలు దేవేందర్, రహమత్ పాషా, జూనియర్ అసిస్టెంట్ అశోక్, రికార్డు అసిస్టెంట్లు తిరుపతి, మల్లేష్, సిబ్బంది ఉన్నారు.




## పారిశుద్ధ్య కార్మికుల కాళ్ళు కడిగిన వరంగల్ జిల్లా డిపిఓ కౌసల్య దేవి

నెక్కొండ,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త
స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో మరియు జిల్లా పంచాయతీ అధికారి వరంగల్ కౌసల్య దేవి డిఆర్డిఓ,జిల్లా వ్యవసాయ అధికారి మరియు మండల ప్రత్యేక అధికారి అనురాధ, ఎంపీడీవో జి దయాకర్, ఎంఈవో రత్నమాల, ఎంపీఓ ఏ సునీల్ రాజు, హైస్కూల్ హెడ్మాస్టర్ రంగారావు, ఏపీఓ ఐ జకాబు, ఏపిఎం శ్రీనివాస్, మండల ఏఈ రాజ్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, స్థానిక పంచాయతీ కార్యదర్శి సదానందం, వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, మహిళా సంఘ సభ్యులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు మరియు నెక్కొండ గ్రామ ప్రజలు హాజరైనారు.ఈ కార్యక్రమంఓ నెక్కొండ విలేజ్కు సంబందించి సామాజిక చిత్రపటం తయారు చేయడం జరిగింది.అందులో ఎక్కడైతే చెత్త చాలారోజులుగా ఉన్నటువంటి దాన్ని గుర్తించి బుధవారం దానిని క్లీన్ చేయించారు.క్లీన్ చేసిన ప్రదేశంలో మొక్కలు నాటడం జరిగింది.పాఠశాల ఆవరణలో సీఈఓ చేత మరియు డిఆర్డీవో చేత మొక్కలు నాటించారు.పారిశుద్ధ్య కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.బుధవారం వాళ్లకి హెల్త్ చెకప్ చేయడం జరిగింది.అదేవిధంగ మందులు ఇవ్వడం కూడా జరిగింది.పైన చిత్రపటంలో చూపించిన విధంగా గ్రామాలలో పారిశుద్ధ్యనికి కారకులైన



ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు కౌసల్యాదేవి ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా పరిషత్ మరియు జిల్లా పంచాయతీ అధికారి జి రామ్ రెడ్డి వారిని సన్మానించి వాళ్ల కాళున కడగడం జరిగింది.ఎందుకంటే ప్రజల ఆరోగ్యాలని రక్షించే బాధ్యత గ్రామ పారిశుద్ధ్య కార్మికులపైనే ఉందన్నారు.ఈరోజు మనమంతా ఆరోగ్యంగా ఉండడానికి కారణం మరియు వారు చేస్తున్న సేవకు గుర్తింపుగా పై కార్యక్రమం నిర్వహించారు.చివరగా స్వచ్ఛతాహి సేవ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.పరిశుద్ధ్య కార్మికుల పేరు బస్కె శ్రీనివాస్ నెక్కొండ గ్రామపంచాయతీ,పారిశుద్ధ్య కార్మికురాలు ఓరుగంటి ప్రమీల ముదిగొండ గ్రామపంచాయతీ.

## వయో వృద్ధులకు సంబంధించిన పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త
తల్లిదండ్రులు,వయోవృద్ధుల పోషణ,సంక్షేమ చట్టం-2007 ప్రకారం పెండింగ్లో ఉన్న కేసులను ఆర్డీవోలు త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.బుధవారం మనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం నుండి అక్టోబర్ 1తేదీన నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నేపథ్యంలో అధికారులు,వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి సంబంధించిన వారంరోజుల కార్యక్రమాలు కార్యాచరణ వివరాల గోడ ప్రతులను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారంరోజుల పాటు నిర్వహించే అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవవ సందర్భంగా వయోవృద్ధులకు సంబంధించిన పలు కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధులకు సంబంధించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.చట్టంపై అవగాహన కల్పించడానికిప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలలో అవగాహన కల్పించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అనంతరం వయోవృద్ధుల హక్కులను సంరక్షిస్తామని అందరి చేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలోజిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, పరకాల ఆర్డీవో నారాయణ, ఇతర అదికారులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం చట్ట విరుద్ధం

### వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పాఠశాలల విద్యా సంచాలకులు అన్ని మండలాల్లో సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు ఎఫ్ఏసీ ఎంఇఒలుగా ఉత్తర్వులు ఇవ్వడం కోర్టు ధిక్కారమేనని గవర్నమెంట్ టీచర్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పబ్బోజు వీరాచారి, గౌరవాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి తెలిపారు. గతంలో కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో అన్ని పోస్టులకు పదోన్నతులను ప్రభుత్వ ఉపాధ్యాయులకే కేటాయిస్తామని రాత పూర్వకంగా హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రస్తుత సంచాలకులు ఇచ్చిన ఉత్వర్వులు కోర్టును ధిక్కరించడమే అవుతుందని తక్షణమే ఆ ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఇఓ పోస్టులను పదోన్నతుల ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులకు మాత్రమే ఇచ్చిన కోర్టు తీర్పును గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం రవి, మండల బాధ్యులు కూడా పాల్గొని ఉత్తర్వులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.

## బల్దియా ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

### ప్రారంభించనున్న నగరమేయర్, కమిషనర్

పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా మహా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటలకు బల్దియా ఇండోర్ స్టేడియంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాన్ని మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. జిడబ్ల్యుఎంసిలో పారిశుధ్య సేవలు నిర్వహిస్తున్న సిబ్బంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పసరలో పండిట్ దీన్ దయాళ్ జయంతి వేడుకలు

గోవిందరావుపేట, ప్రభాతవార్త :
పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలతో బీజేపీని బలోపేతం చేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. బుధవారం పసర గ్రామంలో బీజేపీ మూల సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలను మండల కన్వీనర్ మార్క సతీష్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం అధ్యక్షతన వేడుకలను కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భారతీయ జన సంఘ్ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన ముఖ్యులలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఒకరని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేసిన గొప్ప సంస్కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని అన్నారు. ఈ కార్యక్రమంలో శిలమంతుల రవీంద్రాచారీ, ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్, సభ్యత్వ ప్రముఖ్ మండల లవణ్, ఏనుగు రవీందర్ రెడ్డి, జినుకుల క్రిష్ణాకర్, రుద్రారపు సురేష్, కొత్త సుధాకర్ రెడ్డి, జీడి ప్రశాంత్, యార్లగడ్డ సావిత్రమ్మ, కర్ర సాంబశివరెడ్డి, సాంసోత్ రాజన్న నాయక్, మేరుగు సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సదానందం, వంగాల సోమిరెడ్డి, యార్లగడ్డ నాగేశ్వరరావు, శిబు సోరెన్, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దుల్లో కలకలం

### చిరుత పులి చర్మం పట్టివేత
### నిందితుని ఆరెస్టు వివరాలు వెల్లడించిన ఏటూరు నాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ

ములుగు జిల్లా క్రైం ప్రభాతవార్త :
చిరుతపులిని సంహరించి చర్మంతో వెళ్తున్న నిందితులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎటురునాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు. ములుగు జిల్లా వాజేడు మండలం చంద్రుపట్ల నేషనల్ హైవే 163 క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన సమాచారంతో పోలీసు, ఫారెస్టు శాఖ సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై చిరుపులి చర్మాన్ని తరలిస్తున్న వ్యక్తి పట్టుబడ్డాడు. ఏటూరు నాగారం ఎఎస్పీ శివం ఉపాధ్యాయ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. చత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, భూపాలపట్నం ప్రాంతానికి చెందిన జాడి మహేందర్ ద్విచక్ర వాహనంపై చిరుతపులి చర్మాన్ని తెలంగాణలోని ప్రముఖ నగరంలో విక్రయించేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పేరూరు పోలీసులు, అటవీ శాఖ అధికారులు చంద్రుపట్ల క్రాస్రోడ్డు వద్ద పట్టుబడ్డాడు. ద్విచక్ర వాహనాన్ని, చిరుతపులి చర్మాన్ని, నిందితుడి చరవాణిని స్వాధీనం చేసుకున్న అధికారులు నిందితున్ని అరెస్టు చేసి వన్య మృగ సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజేడు ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి, వెంకటాపురం సిఐ బండారు కుమార్, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్, పోలీసు సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 27న సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలం

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 27న ఉదయం 11గంటలకు కొబ్బరికాయలు, పూజాసామాగ్రి అభిషేకం, వాహనపూజ సామాగ్రి మినహాయించి తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కు లైసెన్స్ కోసం సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మోహన్‌బాబు బుధవారం తెలిపారు. టెండర్‌లోపాల్గొనే వారు ఈనెల 26న సాయంత్రం 5గంటలకు కార్యాలయంలో రూ.1వేయి చెల్లించి షెడ్యూల్ పొందాలని కోరారు. బకాయిలు చెల్లించకుంటే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి గత పదిహేను ఏళ్లుగా టెండర్లు వేసిన కాంట్రాక్టర్లు బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని, ఇప్పటివరకు ఆలయానికి బకాయిలు చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలతోపాటు వారిని బ్లాక్‌లిస్టులో పెడుతామని హెచ్చరించారు. వెంటనే బకాయిలు చెల్లించి దేవస్థానం అభివృద్ధికి సహకరించాలని ఆలయ ఈవో మోహన్‌బాబు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారిణి

*తరిగొప్పుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల విద్యాధికారిణిగా నెల్లుట్ల జానకి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థులకు చదువు అందించాలని అన్నారు. అనంతరం మండల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో ఆమెను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఇంతకుముందుగా ఎంఈవోగా విధులు నిర్వహించిన బానోతు భగవాన్‌ను ఆలేరు శ్రీనివాసపురం జడ్పీహెచ్ఎస్‌కు సాధారణ బదిలీ అయ్యారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో స్వచ్ఛతకు ప్రతీ ఒక్కరు సహకరించాలి

*పాలకుర్తి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలకేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో రాములు సందర్శించారు. ఈసందర్భంగా స్వచ్ఛత ప్రతిజ్ఞను విద్యార్థులచే చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం ప్రతీరోజు అందించాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరచారి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరిలో పత్తిలో సస్యరక్షణ చేపట్టాలి

*తరిగొప్పుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



వ్యవసాయ క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏరువాక కేంద్రం భువనగిరి ప్రధాన శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో పత్తిలో బ్యాక్టీరియా, నల్లమచ్చ తెగులు, కాయ కుళ్లు తెగులు, పూత గూడ రాలడం, వరిలో అగ్గితెగులు, కాండం తొలుచు పురుగులు గమనించి వాటి సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బి.అనిల్‌కుమార్, డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ఎస్ బీనా, నర్మెట మండల వ్యవసాయాధికారి సంతోషి, వ్యవసాయ విస్తరణ అధికారులు కమల, రేష్మ, ప్రవల్లిక రైతులు పింగిలి రాంరెడ్డి, రమేష్, రాకేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరిపై తప్పుడు ఆరోపణలు తగదు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



జనగామ కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిపై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతీథులు కాదని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాయకుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఎవరికి కూడా చిన్నపాటి హాని చేయలేదని, వారిపై కావాలని దుష్ప్రచారం సృష్టించి పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యే ఉన్నప్పుడు తన సొంతడబ్బులతో కాలువలు ఎస్టిమేషన్ చేయించి ద్యాంలు తెప్పించి బీడు భూములకు నీరు అందించిన ఘనత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిదేనన్నారు. ఇప్పటికీ వారితో లిసి పనిచేసిన జిల్లా, మండల నాయకులను అడిగినా వారి నిజాయితీ గురించి చెబుతారని అన్నారు. అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని, ఇకమీద ఎవరైనా కాంగ్రెస్‌పార్టీకి మండలంలో, జిల్లాలో వ్యతిరేకంగా పనిచేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వేముల వెంకట్‌గౌడ్, నీల రమేష్, జ్యోతి భాస్కర్, నరేష్, మహేందర్, కర్రె నరేష్ పాల్గొన్నారు.

## ప్రజల హక్కులకై పోరాడే పార్టీ సీపీఎం

*బచ్చన్నపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



ప్రజల హక్కులకోసం పోరాడే సీపీఎం పార్టీని బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొడ్వటూరు గ్రామంలో సీపీఎం పార్టీ గ్రామశాఖ మహాసభల సందర్భంగా పార్టీ సీనియర్‌నాయకులు బుధవారం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభకు నీలా మనెమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ సీపీఎం పార్టీ నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడుతూ ప్రజల హక్కులకోసం పోరాడే పార్టీసీపీఎంను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామశాఖ కార్యదర్శిగా కామ్రేడ్ మిన్నలాపురం ఎల్లయ్యను పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు, పాలెం రాములు, బండ పోషవ్వ, మిన్నలాపురం శ్రీధర్, మల్లం అంజమ్మ, పాకాల కవిత, సౌందర్య పాల్గొన్నారు.

## పెన్షన్ అక్రోష్ మార్చ్‌ని జయప్రదం చేయండి

*మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్25,ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే పెన్షన్ ఆక్రోష్ ర్యాలీలో ఉద్యోగ ఉపాద్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి అన్నారు. బుధవారం స్థానిక కంకరబోడ్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాద్యాయ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ స్కీం విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, లింగారెడ్డి, నాగముని, నాగరాజు, రఫిక్, వీరన్న, మమత, శంకర్, శ్రీను, రాము, ధనుంజయ, నవత, భవాని, శంకర్, మధు, విజయ్, సత్యనారాయణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులుగా జైన రమేష్

*జనగామ టౌన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా 2024-26సంత్సరానికి గాను గౌరవ అధ్యక్షులుగా జైన రమేష్ ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షులు పార్శి కమల్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా కమల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో నామినేషన్ ప్రక్రియలో అనంతరం జైన రమేష్, గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ లకు చెందిన ఇద్దరి నామినేషన్‌లు రావడం వల్ల జనగామ పట్టణ జిల్లా సంక్షేమం కోసం పెద్దల సమక్షంలో లక్కీ డ్రా పద్ధతిన గెలుపొందిన వారిని అధ్యక్షులుగా, గెలుపొందని వారిని గౌరవ అధ్యక్షులుగా ఉండేందుకు ఒప్పందం చేసుకున్న మేరకు గౌరవ అధ్యక్షులుగా జైన రమేష్‌ను ఎన్నుకున్నట్లు కమల్ తెలిపారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.

## నేడు చాకలి ఐలమ్మ జయంతి

*జనగామ టౌన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఈనెల 26 (గురువారం)న కలెక్టర్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతులు అభివృద్ధి అధికారి రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 26న చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ భవనంలో అధికారికంగా నిర్వహింబ బడుతున్నందున జిల్లా ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షుడు జైనరమేష్‌కు ఘనసన్మానం

*జనగామ టౌన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :*



ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా 2024-26సంవత్సరానికి గాను జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా పలు సంఘాల నాయకులు జైన రమేష్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, గౌరవ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య మహాసభ అధ్యక్షులు పార్శి కమల్‌కుమార్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు జొన్న రాజేశ్వరరావు, మహాసభ మాజీ అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్రగుప్తా తోపాటు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్



జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్‌కుమార్, లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షులు ఎడమ సంజీవరెడ్డి, గౌరవ సభ్యులు మర్యాల అశోక్, కృష్ణజీవన్ బజాజ్, చందా ప్రభాకర్, కుతాటి ఉప్పలయ్య, దుర్గా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పలువురు గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన జైన రమేష్‌ను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాబోయే కాలంలో మంచి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ మహాసభ అభివృద్ధికి పాటుపడుతానని తెలియచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 10ఎకరాలలోపు సాగు రైతులకు రైతు భరోసా తక్షణమే వర్తింపచేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

రైతుల పెట్టుబడి సహాయం కోసం తక్షణమే 10ఎకరాల లోపు సాగు చేసే రైతులందరికీ రైతు భరోసా అమలు చేసి ఎకౌంట్లో డబ్బులు జమ చేయాలని రైతులు పండించే అన్ని రకాల వరి ధాన్యాలకు క్వింటాకు 500రూపాయల బోనస్ వర్తింపచేయాలని రైతులకు రెండు లక్షల రుణాలను బేషరతులగా మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.బుధవారం అఖిల భారత రైతు సమైక్య(ఏఐకెఎఫ్) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ కార్యాలయంలో జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్రంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ విధానాలపై




చర్చించారు.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 30లక్షల ఎకరాల సాగు అవుతున్న అధిక వర్షాలు ప్రభుత్వ విధనాలతో రైతుల పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని ఒకవైపు ఉత్పత్తి ఖర్చులు పెరిగిపోయ మరోవైపు అధిక వర్షాలతో పంటలు కోల్పోయి ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాన పంటలైన పత్తి మొక్కజొన్న తీవ్రంగా దెబ్బతిన్నాయని కేవలం వరి పంట మాత్రమే కొంత ఆశాజనకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు చేపట్టనున్నట్లు రైతులంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, మహమ్మద్ ఇస్మాయిల్, వక్కల కిషన్, సింగతి మల్లికార్జున్, నాగెలిన కొమరయ్య, కర్ర రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మారయ్య, అంజయ్య, పెంటయ్య, ఒడ్డే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## రెండోసారి పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి ఎన్నిక

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా చెన్నారావుపేట మండలం చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఈదునూరి రవీందర్ రెడ్డి మరోసారి ఎన్నికయ్యారు.తెలంగాణ స్టేట్ వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం జడ్పి హాల్ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో రెండవ సారి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ ఏర్పాటయింది.అధ్యక్షులుగా ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ గఫార్, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా ఇంద్రసేనారెడ్డి, కార్యదర్శిగా నరసింహారెడ్డిలు ఎన్నికయ్యారు.కాగా జిల్లా అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి రవీందర్ రెడ్డితో పాటు ఇతర కార్యవర్గం ఎన్నిక కావడం పట్ల పిటిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు పూజరి సురేందర్ ప్రదాన కార్యదర్శి బానోతు వెంకన్న సంతోషం వ్యక్తం చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు.అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010పద్దు కింద జీతాలు అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులకు టైమ్ స్కేల్ అందించాలని గురుకుల పాఠశాలలకు పనివేళలో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రబాతవార్త

ప్రస్తుత వాతావారణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులు పత్తి పంటలో నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి మెండు అశోక్ తెలిపారు.బుధవారం ఆయన గురిజాల గ్రామంలో పలు రకాల పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలను నీరు నిల్వ ఉండకుండా చూడాలని అధిక వర్షాలకు ఎండు తెగులు ఆశించే అవకాశం ఉందని అన్నారు.దీనిని నివారించడానికి సిఓసి 3 గ్రాములు,కార్బండాజిమ్ 1 గ్రాములు 1లీటరు నీటిని కలిపి మొక్కల మొదళ్ల వద్ద పోయాలన్నారు.అదేవిధంగా ఆకుమచ్చ కాయకుళ్లు తెగుళ్ల ఆశించే అవకాశం ఉందని అధిక వర్షాలు చీరుజల్లులు గాలిలో తేమ శాతం అధికంగా ఉన్నప్పుడు తెగుళ్ల ఆశిస్తాయన్నారు.వీటి నివారణకు కార్బడిజం, మంకోజపు 500గ్రాములు లేదా ట్రైఫ్లాక్సిస్టోబిన్, టెబెకనోజోల్ 80గ్రా,ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు.కాయకుళ్ళు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 600గ్రా.ఒక ఎకరానికి పిచికారి చేయాలన్నారు.అదేవిధంగా వరి ఇతర పంటలను పరిశీలించి రైతులకు సూచనలు ఇచ్చారు.



## ప్రయివేట్ హాస్పిటల్స్ దోపిడిని అరికట్టాలి

-సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త




వైద్యం పేరుతో నర్సంపేట పట్టణంలో కొన్ని ప్రైవేట్ హాస్పటల్స్ చేస్తున్న దోపిడిని అరికట్టాలని సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పటల్స్ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కనీస నిబంధనలు పాటించకుండా ధనార్జిని ధ్యేయంగా పని చేస్తున్నాయని వైద్యం కోసం హాస్పిటల్‌కి వచ్చిన పెషేంట్లని నిలువు దోపిడి చేస్తున్నారని ఇష్టానుసారంగా టెస్ట్ పరీక్షలు,స్కానింగ్,అడ్మిట్ పేర్లతో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఫీజుల వివరాలు నోటీస్ బోర్డులో పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి పాటించడం లేదని కొన్ని హాస్పిటల్స్‌లో నోటీసు బోర్డులో డిస్ప్లే చేసినప్పటికీ ఫీజుల కంటే ఎక్కువగా వసులు చేస్తున్నారని కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ పిఆర్వోలను పెట్టుకొని ఆర్‌ఎంపిలు దగ్గరికి వెళ్లి మా హాస్పటల్స్‌కు మీ దగ్గరికి వచ్చే పేషంట్లను పంపిస్తే మీకు కమీషన్ అందిస్తామని చెప్పి ఆర్‌ఎంపీల ద్వారా వచ్చిన పెషేంట్ల దగ్గర నిలువు దోపిడి చేస్తున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్స్‌పై చర్యలు తీసుకోవాలని లేకపోతే నిబంధనలు పాటించని హాస్పటల్లో ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, నాయకులు కలకోట అనిల్, జగన్నాధం, కార్తీక్, తోటకూరి రాజేష్, నరేష్, కొండి మల్లయ్య,నర్సింహా రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల యూత్ నాయకుని జన్మదిన వేడుకలు

నెక్కొండ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఘనంగా మండల యూత్ నాయకులు ఆవుల శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు టీపీసీసీ సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెసన అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఈదునూరి సాయికృష్ణ, బర్ల వీరభద్రం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, రాచకొండ రఘు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ పథకాలు అందించాలి

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల హక్కుల పోరాట సమితి నర్సంపేట ఉద్యమకారులు ఆర్డీఓకి మెమోరండం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన తెలంగాణ ఉద్యమకారులకు 250గజాల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఈ డిమండ్లను వెంటనే ఇవ్వగలరని ఉద్యకారుల సంఘం నర్సంపేట డివిజన్ ఆధ్వర్యంలో దార్ల రమాదేవి ఈ యొక్క సమావేశంలో పాల్గొన్న మత్స్య నరసయ్య గౌడ్, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పుట్టపాక కుమారస్వామి, బైరి తిరుపతి రెడ్డి, బోళ్ల స్వామి, పులిగిలల యాదగిరి, పలనాడు సాంబయ్య, దుగ్గి రాజు, వేల్పుల సురేష్, గాన్లోజు భాస్కర్, బోనాల రవి, పెండ్యాల కృష్ణ, దార్ల చంద్రమ్మ, రచ్చ రఘు, పోన్నం రజిత, మిడిది రవి, వాసం సాంబయ్య, వడ్లపెల్లి శ్రీనివాస్, దొంగల సురేష్, బోనాల రవి పాల్గొన్నారు.

## అసోసియేటెడ్ అధ్యక్షునిగా మహేందర్

మహిళా కార్యదర్శిగా వినోద

నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త





పిఆర్‌టియు వరంగల్ జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడిగా మండలంలోని అరవయ్యపల్లి ప్రాథమికోన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు అన్న మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నారక్కపేట పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ కే.వినోద జిల్లా మహిళా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడానికి సహకరించిన రాష్ట్ర అద్యక్షుడు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఈదునూరి రవీందర్‌రెడ్డి, అబ్దుల్ గఫర్, నల్లబెల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నకిరెడ్డి మహేందర్, ఉడుత రాజేందర్‌తో పాటు కమిటీ సభ్యులందరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాభోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పనిచేసి సంఘ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని ఆయనపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవాలో భాగస్వాములు కావాలి

చెన్నారావుపేట,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎంపీడీవో శ్రీవాణి అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పరిసరాల చుట్టూ శ్రమదానం చేపట్టారు.అలాగే సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్ రాజు, మండల పరిషత్ సిబ్బంది పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధిలో కొంగజపం చేస్తున్న పాలకులు

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)
పాలక ప్రభుత్వాలు దళితులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించటంలో కొంగ జపం చేస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ ఆరోపించారు. జిల్లా కౌన్సిల్ సమావేశం పట్టణంలోని రావినారాయణరెడ్డి భవన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వ వనితీరు ఆమోదయోగ్యంగా లేదని, పార్లమెంట్‌లో సమర్పించిన సమాచారం ప్రకారం తొమ్మిది మంత్రిత్వ శాఖలలో 82022 ఖాళీలు ఉండగా కేవలం 43 శాతం మాత్రమే భర్తీ చేశారన్నారు.




ప్రతిష్టాత్మకంగా విద్యా సంస్థల్లో పరిస్థితి కూడా దీనంగా ఉందని ఖాళీ పోస్టులను భర్తీ చేయటంలో పాలకులు విఫలం ఆయ్యారని విమర్శించారు. మోదీ నాయకత్వంలో ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ సేవలు, ఉన్నత విద్యలో ప్రవేటీకరణ వేగవంతం కావడానికి ప్రవేట్‌రంగంలో రిజర్వేషన్లు లేకపోవటంతో రాజ్యాంగ ఆదేశాలను ఉల్లంఘన చేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గాలకు న్యాయంగా చెల్లించాల్సిన 7.51 లక్షల కోట్ల రూపాయలను నిలిపి వేయటంతో పాటు ఎస్సీ సబ్‌ప్లాన్ రద్దు చేయటం ఎంత వరకు సమంజస మన్నారు. ఈ సమావేశంలో డిహెచ్‌పిఎస్ నాయకులు మరాశి కాంతారావు, రాసపల్లి భద్రయ్య, నేరేళ్ల జోసఫ్, పీక రవి, పొనగంటి లావణ్య, పెదముముల సంధ్య, రవీందర్, రాజబాబు, తిరుపతమ్మ, రాములు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## ప్రభుత్వ స్థలంలోని నిర్మాణాల తొలగింపు

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)



భూపాలపల్లి పట్టణంలోని సర్వేనెంబర్ 170లో గల ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను బుధవారం రెవిన్యూ, మున్సిపాలిటి, పోలీసుల ఆద్వర్యంలో తొలగించారు. భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామ శివారులోని సర్వేనెంబర్ 170లోని అసైన్డ్ భూమిలో అక్రమంగా రేకులషెడ్డు నిర్మాణం చేశారు. అదే సర్వేనెంబర్‌లో 2.19 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు చదును చేశారు. ఈ ప్రాంతంలో ఎకరానికి ప్రస్తుత మార్కెట్ విలువ రూ. 10 కోట్లు ఉండగా, గత ఏడాది కొందరు పట్టాలు పొందారు. నాలా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో పాటు మున్సిపాలిటి అనుమతి లేకుండా రేకులషెడ్డు నిర్మాణం చేయగా బుధవారం అట్టి నిర్మాణాలను తొలగించారు. ఇదిలా ఉండగా తమకు ప్రభుత్వం పట్టా ఇచ్చిందని అయినప్పటికి తమ భూమిలో నిర్మాణాలు చేస్తే తొలగించటం పట్ల మోరే వెంకటయ్య ఆవేదన వ్యక్తం చే శారు. దళితులమైన మాకు న్యాయం చేయాలని ఆయన అధికారులను వేడుకున్నారు.

## రైతులు అదునాతున సాంకేతిక పరిశోధనతో కూడిన వ్యవసాయం చేయాలి

### రైతు అవగాహన సదస్సులో టిఎస్ఎం దిలీప్

టేకుమట్ల, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త)



రైతులు అధునాతన సాంకేతిక పరిశోధనతో కూడిన వ్యవసాయాన్ని అవలంభించాలని బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ టిఎంఎస్ దిలీప్ అన్నారు. బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టిఎస్ఎం దిలిప్ ఆధ్వర్యంలో అదునాతన సాంకేతిక పరిశోధనతో రూపొందించిన ఇంప్లిసిట్ కిటకానాశిని పురుగు మందును రైతుల చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంప్లిసిట్ మిరప పంటలో పై ముడత క్రింది ముడతకు గల కారణమైన తామర పురుగు నల్లి రబ్బరు పురుగు లద్దె పురుగు నివారణకు ఇంప్లిసిట్ని విడుదల చేస్తూ రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ ఆర్ రాజేందర్, మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్న కుమార్ శ్రావణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకుల అరెస్టులను ఖండించాలి

బయ్యారం, సెప్టెంబర్25, (ప్రభాతవార్త):



గ్రామాభివృద్ధి స్థలంపై చోటుచేసుకున్న వివాదంలో అఖిలపక్ష నాయకుల అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలపక్ష నాయకులు గౌని ఐలయ్య అన్నారు. బుధవారం అఖిలపక్ష నాయకుల అరెస్ట్‌కు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తుంటే ఆపని అధికారులు శాంతియుతంగా ధర్నాకు పిలుపునిస్తే జిల్లా పోలీస్ బలగాలతో అఖిలపక్ష నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం బాధాకరం అన్నారు. అక్రమాలు చేసే వారికి రక్షణ కల్పించడం ఎంటని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన అఖిలపక్ష నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఖాళీగా ఉన్న జమేదార్ పోస్టులను భర్తీ చేయాలి

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)



సింగరేణిలో ఖాళీగా ఉన్న జమేదార్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పసునూటి రాజేందర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న జమేదార్ పోస్టులను భర్తీ చేయటం కోసం నోటిఫికేషన్ ఇచ్చి ఏడాది కావస్తున్నా నేటి వరకు భర్తీ చేయటం లేదన్నారు. అర్హత కలిగిన సీనియర్ సెక్యూరిటి గార్డులు ఉన్నప్పటికి సింగరేణి యాజమాన్యం పరీక్ష నిర్వహించి పదోన్నతులు కల్పించాలన్నారు. అదే విధంగా జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఖాళీల కోసం సైతం పరీక్షలు నిర్వహజించి పదోన్నతులు కల్పించాలని కోరారు. సుమారు 12 ఏళ్ల నుండి సెక్యూరిటి విభాగంలో రిక్రూట్‌మెంట్ లేదని, మెడికల్ ఇన్వాలిడేషన్, సర్వీస్ పూర్తి అయిన వారి స్థానాల్లో సంస్థను రక్షించే సెక్యూరిటి విభాగంను బలోపేతం చేయటం కోసం రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కోరారు.

## ఘనంగా గ్రోత్ మేళ పోషణ మాస ఉత్సవాలు

టేకుమట్ల, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త)



టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట, ఆరేపల్లి అంగన్వాడి సెంటర్స్‌లో బుధవారం ఘనంగా గ్రోత్ మేళ పోషణ మాస ఉత్సవాలు ఘనంగా గ్రోత్ మేళ పోషణ మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ వనమాల, నిర్మల, రమ్య ఆధ్వర్యంలో పోషణ్ మాస కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు చేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మట్లాడుతూ గర్భిణీ బాలింతలు, కిశోర బాలికలు పోషణ లోపం లేకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలి, రక్తహీనత లేకుండా చూసుకోవాలని వారికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఆయాలు రాజేశ్వరి వినోద రజిత ఆశ కార్యకర్తలు కవిత రజిత గర్భిణి శ్రీ చింతలపల్లి తేజశ్రీ ప్రత్యూష తల్లులు రమ, హరిక, పాఠశాల ఉపాధ్యాయులు హరికృష్ణ వేణు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాశాఖధికారిగా సుధాకర్

టేకుమట్ల, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారంగా టేకుమట్ల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల నోడల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న చిదిరాల సుధాకర్‌ను మండల విద్యాధికారిగా నియామకం చేయబడింది. ఈ సందర్భంగా టేకుమట్ల మండల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు నూతన మండల విద్యాధికారి సుధాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన విద్యాధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించి మంచి ఉపాధ్యాయులుగా పేరు సంపాదించాలని అలాగే ఉపాధ్యాయుల పరస్పర సహకారంతో విద్యార్థులను మంచి బావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని కోరారు. ఉపాధ్యాయులు నెరుపటి ఆనంద్, కవిత పంకజ అనిత, ప్రకాశ్, విద్యారాణి, తిరుపతి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటి కలెక్టర్‌ను సన్మానించిన టిపియుఎస్

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిప్యూటి కలెక్టర్ తిరుదాసు వెంకటేష్‌ను తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ ఆద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి శ్రీభక్త మార్కండేయ మహర్షి చిత్రపటంను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల రాజరవితేజ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిట్ట ఉమాదేవి, శకుంతలాదేవి, జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, కార్యవర్గ సభ్యులు రాణాప్రతాప్, విశ్వనాథం, కిరణ్, ప్రశాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జయంతిని విజయవంతం చేయాలి

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న నిర్వహించే కార్యక్రమానికి పద్మశాలి కులబాంధవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోనే భాస్కర్, ప్రధాన కార్యదర్శులు ఎలగొండ రాజేంద్రప్రసాద్, బీమనాదుని సత్యనారాయణ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని అధికారికంగా జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నందున ఉదయం 10 గంటలకు పద్మశాలి కులబాంధవులు, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)



జిల్లా ఎస్సీ కార్పోరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన దుర్గం లింగమూర్తి మొబైల్ టిఫిన్ సెంటర్‌ను బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా ఏదో ఒక పనిచేసుకొని కుటుంబానికి ఆసరాగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, నాయకులు బెద్దల తిరుపతి, కుమ్మరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయంకు స్థలం కేటాయించాలని వినతి పత్రం

భూపాలపల్లి, సెప్టెంబర్25, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం కోసం స్థలంను కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మకు బుధవారం భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్య నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిత ప్రకాష్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కలెక్టర్‌కు వినతి పత్రంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విస్లావత్ దేవన్, వెంపటి భువనసుందర్, పిప్పాల రాజేందర్, జంగిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్‌పాస్‌లు నిర్మించాలి

-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్, సెప్టెంబర్25,ప్రభాతవార్త: జిల్లా నుండి కేసముద్రం వెళ్లే రైల్వే లైన్‌లో అండర్‌పాస్‌లు నిర్మించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ రైల్వే డిఆర్‌ఎం భారతీశ్ కుమార్ జైన్‌ను కోరారు. బుధవారం హైద్రాబాద్‌లో వారిని కలిసి మాట్లాడుతూ జిల్లా నుండి కేసముద్రం వెళ్లే మధ్యలో అన్నారం, సర్వాపురం గ్రామాల వద్ద రైల్వే అండర్‌పాస్‌లు లేకపోవడంతో ప్రజలు ట్రాక్ దాటాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తుందన్నారు.



అటువైపు నుండి వెళ్లే గొర్ల రైలు ప్రమాదంలో మరణిస్తున్నాయని రైతులు బిక్కుబిక్కు మంటూ రైలు ట్రాక్ దాటడానికి భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రైల్వే అధికారులు చొరవ తీసుకొని అండర్‌పాస్‌లు నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే డిఆర్‌ఎం ఈ సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించేలా కృషిచేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు రమేష్‌చందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## చెరువు కట్టపై సుందరీకరణ పనులు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



మున్సిపాలిటి పరిధిలోని కంబాలచెరువు కట్టపై సుందరీకరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం చెరువు కట్టను సందర్శించి మాట్లాడుతూ పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు సరదాగా గడుపడానికి వీలుగా సుందరీకరణ పనులు, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పార్క్‌లకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డిఈ ఉపేందర్, తహాశీల్దారు భగవాన్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పిని కలసిన నూతన ఎస్సైలు

మహబూబాబాద్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



ఇటీవల రాష్ట్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న జిల్లాకు కేటాయించబడ్డ ఎస్సైలు బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. బాధ్యతలు సక్రమంగా నిర్వహించి పోలీస్ అంటే ప్రజల పట్ల గౌరవం పెంచేలా విధులు నిర్వర్తించాలని, పోలీస్ శాఖకు మంచిపేరు తీసుకరావాలని ఎస్పి ఆకాంక్షించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు సకాలంలో టీకాలు వేయాలి

-సబ్‌యూనిట్ ఆఫిసర్ శ్రీనివాస్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సబ్‌యూనిట్ ఆఫిసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక కట్టెలమండి అంగన్వాడి సెంటర్, ఇందిరా నగర్ కాలనీ యూపిహెచ్‌సిలో నిర్వహించిన వ్యాది నిరోదక టీకాలు కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సిన్ చల్లటి ప్రదేశంలో ఉంచి టీకాలు వేయాలన్నారు. వ్యాక్సిన్ గడువుతేదీ, నాణ్యతను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా కంకరబోడ్ స్కూల్‌ను పరిశీలించి కూరగాయలు, బియ్యం సామాగ్రిని పరిశీలించి సూచనలు చేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో రవీందర్, ఏఎన్‌ఎం భవిత, లలిత, అంగన్వాడి టీచర్ మాధవి, ఆశ సరిత, ప్రిన్సిపల్ కోట్యానాయక్, నాగముని, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## 27న ప్రాథమిక వ్యవసాయ మహాజన సభ

బయ్యారం, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



ఈ నెల 27న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మహాజన సభ నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు మూల మధుకర్‌రెడ్డి బుధవారం తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో చేయాల్సిన కార్యక్రమాలపై సభ్యుల సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులందరు సకాలంలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు

-మండల అఖిలపక్ష నాయకుల ముందస్తు అరెస్టులు

బయ్యారం, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



మండల రెవెన్యూ సర్వే నెంబర్ 687లో సిఎంసి స్థలం వివాదంలో మండల అఖిలపక్ష నాయకులను బుధవారం ముందస్తు అరెస్టులు చేశారు. గత 2001లో గోగినేని శేషగిరి రావు గ్రామ అభివృద్ధికి తెల్లకాగితం రాసి ఇచ్చారని నేటి వరకు ఈ భూమి కంఠం సర్కార్, రెవెన్యూ రికార్డులలో నమోదు చేసి ఉండగా గ్రామానికి ఇచ్చిన భూమిలో నిర్మాణాలు చేస్తున్నారని తహాశీల్దారు విజయకి పిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేయకూడదని నోటీసులు అంటించగా నిర్మాణాలు ఎలా చేస్తారని అఖిలపక్షం నాయకులు రాస్తారోకోకు పిలుపునివ్వగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు డిఎస్పి తిరుపతిరావు పోలీసులతో కలసి ముందస్తు అరెస్టులు చేశారు. అదేవిధంగా అట్టి భూమి తమదే అంటున్న ఆంగోతు ఏసు, భూక్య హరిరాంలను కూడా పోలీసులు ముందుస్తు అరెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ రవికుమార్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషనలైజేషన్‌ను రద్దు చేయాలి

మహబూబాబాద్‌రూరల్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



ప్రభుత్వం తీసుకొచ్చిన రేషనలైజేషన్‌ను వెంటనే రద్దు చేయాలని ఉద్యోగుల జెఎసి మండల అధ్యక్షుడు భూక్య రామోజినాయక్ అన్నారు. బుధవారం భోజన విరామ సమయంలో జీవో 25కి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రేషనలైజేషన్, వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 25 ప్రభుత్వ పాఠశాలలకు గొడ్డలిపెట్టు లాంటిదన్నారు. ఈ జీవో ప్రకారం విద్యార్థి, ఉపాద్యాయుల నిష్పత్తి శాస్త్రీయంగా లేదని ఈ జీవోను ప్రభుత్వం ఎంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాలోతు కోటియా, గోవర్ధన్, నాగరాజు, రవి, వీరన్న, మధు, శంకర్, బాలు, జోష్నారెడ్డి, అనితరెడ్డి, భవాని, నవత, మమత, విజయ్, విద్యాసాగర్, సత్యనారాయణరెడ్డి, ఇద్దయ్య, జోస్పిన్, శోభారాణి, వాణి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ పిల్లలను రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలి

మహబూబాబాద్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



జిల్లాలోని స్కూల్స్, అంగన్వాడి సెంటర్‌లో ఉన్న పిల్లలను, సివియర్ మాల్ న్యూట్రిషన్ పిల్లలను గుర్తించి న్యూట్రిషన్ రిహాబిలిటేషన్ సెంటర్‌కు పంపించాలని జిల్లా వైద్యాధికారి మురళీధర్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆర్‌బిఎస్‌కె పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన పిల్లలకు చికిత్స అందించాలన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ చెపట్టాలన్నారు. సమయపాలన పాటించనివారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం ఆఫిసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ కుమార్, ప్రసాద్, కెవి రాజు, డిపిహెచ్‌ఎన్‌వో మంగమ్మ, సబ్ యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, డిపిఓ రుక్ముద్దిన్, ఆర్‌బిఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

-మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్25,ప్రభాతవార్త:



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పట్టణ పరిశుభ్రతతో పాటు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం 18వ వార్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మున్సిపల్ కార్మికులకు ఆరోగ్య శిభిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కమిషనర్ నోముల రవీందర్, వార్డు కౌన్సిలర్‌లు ఎడ్ల వేణు, పోతురాజు రాజు, తాళ్లపల్లి జగన్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ రమ్య, ఎంఎల్‌హెచ్‌పి నితిన్, సూపర్‌వైజర్ పుష్పలీల, మెడికల్ సబ్ యూనిట్ ఆఫిసర్ రామకృష్ణ, శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, రాజేష్, లత, క్రాంతి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతపైనే దేశ భవిష్యత్తు

తొర్రూరు,సెప్టెంబర్ 25,(ప్రభాతవార్త

యువతపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్స కట్ల అనిల్ కుమార్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భారతదేశం అతయంత వేగంగా అభివృద్ధి కి చెందుతున్న దేశమని,ఈ అభివృద్ధికి ప్రధాన కారణం యువశక్తిని అన్నారు.దేశ జనాభాలో 45 శాతం మంది యువజనులే ఉన్నారని,ప్రపంచంలో ఏ దేశానికి కూడా ఇంత యువశక్తి లేదని,మన దేశ గతిని,భవిష్యత్తును అనుసంధానం చేయగల శక్తి



యువతదే అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ సమాజంలో జరిగే సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని,హక్కులు,చట్టాలపట్ల యువత సరైన అవగాహన అలవర్చుకోవాలని, వీటిపై సరైన పట్టు సాధించినప్పుడే సమాజానికి మరింత సేవ చేయడానికి వీలుంటుందని అన్నారు.యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ,సన్మార్గంలో నడుస్తూ దేశ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని వాలంటీర్లకు సూచించారు. తర్వాత స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల డైరెక్టర్ రఘునాథ రెడ్డి,ప్రిన్సిపాల్ వెంకన్న,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్.రామకృష్ణ,అధ్యాపకులు తండా హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కంప్యూటర్స్‌పై అవగాహన కలిగి ఉండాలి : ఎమ్మెల్యే

తొర్రూరు,సెప్టెంబర్ 25,(ప్రభాతవార్త



ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాల స్థాయి నుండి కంప్యూటర్స్ పై అవగాహన కలిగి ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్, మండలంలోని చర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్‌లో ల్యాబు ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య,తొర్రూరుప్రధానోపాధ్యాయులు జిల్లా లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలలో 12 కంప్యూటర్‌లతో ల్యాబ్ లను అందించిన 850 మంది విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ కల్పించేందుకు కృషి చేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ కృష్ణ పాడిశెట్టికి విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి,ప్రముఖ వ్యాపారవేత్త,ఫౌండేషన్ సభ్యుడు అమూల్య రెడ్డి,ప్రముఖ ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్,ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ వంశీ కవం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిద్దు సూర్య,టిపిసిసి మాజీ సభ్యుడు నిరంజన్ రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నాగిరెడ్డి,మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య,వైస్‌చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## కేవుల నాయక్‌కు ఘన నివాళ్ళు

నెల్లికుదురు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ తండ్రి బానోతు కేవులా నాయక్ ఇటీవల మృతి చెందిన క్రమంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన అనంతరం కేవులా నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ వలబోజు వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు దేశబోయిన ముత్యాలు,గంజి గోవర్ధన్, యువ నాయకులు పెరుమాండ్ల జగన్,మట్ట వెంకటరెడ్డి,గుగులోతు రవి తదితరులున్నారు.

## నూతన ఎంఈఓగా రూపారాణి

ఇనుగుర్తి,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎచ్ఎంగా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో సీనియర్ ఎచ్ఎంలకు ఏఈఓగా పదోన్నతలను కల్పిస్తూ అదనపు బాధ్యతలు కేటాయించిన క్రమంలో రూపారాణి బుధవారం మండల ఏఈఓగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పలు పూల బుకెలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జమిలి ఎన్నికల రాజ్యాంగానికి విరుద్ధం

తొర్రూరు,సెప్టెంబర్ 25,(ప్రభాతవార్త



జమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధమని,దేశ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు.బుధవారం మండలంలోని గుర్తురు గ్రామంలో జరిగిన మహాసభలో ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలు భారత దేశం లాంటి అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇది సాధ్యం కాదని అన్నారు.2021 లో జరగాల్సిన జనాభా లెక్కలు ఇప్పటివరకు జరగలేదని త్వరగా కుల గణన,చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి యాకూబ్,యాకయ్య,మధుబాబు,కుమారస్వామి,శంకరాచారి,గుర్రం సారయ్య,రంగారావు,రవి,యాకయ్య,రామకృష్ణ,సత్యం,సోమన్న,రాయపురం యాకయ్య,వెంకన్న,ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వగ్రామం నైనాలలో 'బొడ్డు'కు సన్మానం

నెల్లికుదురు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఇటీవల డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా మండలంలోని నైనాల గ్రామానికి చెందిన బొడ్డు అశోక్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన స్వగ్రామం నైనాల గ్రామం కావడంతో గ్రామ వివిధ పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు,గ్రామస్తులు ఏకమై పాఠశాల ఆవరణలో శాలువాతో సన్మానించారు.అనంతరం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో జేఏఎం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు ప్రాథమిక విద్య పునాది

నెల్లికుదురు,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



చిన్నారి విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు ప్రాథమిక విద్య పునాదిలాంటిదని ప్రాథమిక విద్య జిల్లా విద్యాశాఖ మానిటరింగ్ అధికారి ఆజాద్ అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో 2రోజులుగా హరివిల్లు నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ క్రమంలో శిక్షణలో హాజరైన ఉపాధ్యాయులను వివరాలను తెలుసుకుని మాట్లాడుతూ...హరివిల్లు కార్యక్రమంలో పొందిన శిక్షణను తరగతి గదిలో అమలు పరుస్తూ విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎంలు, ఉపాధ్యాయులు ,సిఆర్‌పిలు,ఎంఐఎస్ కోఆర్టినేటర్,మెసెంజర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటి సర్టిఫికెట్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్,సెప్టెంబర్25,(ప్రభాతవార్త:



పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పోలింగ్ విధుల్లో పాల్గొన్న సిబ్బందికి డ్యూటి సర్టిఫికెట్స్ ఇవ్వాలని టి పి టి ఎఫ్ మండల అధ్యక్షుడు ఘనపురం బిక్షపతి అన్నారు. బుధవారం ఆర్డివో అలివేలుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హౌస్ ఆఫ్ పార్లమెంట్ పోలింగ్ విధుల్లో వేరువేరు ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారన్నారు. వారు మూడు రోజులు విధుల్లో ఉన్నారని పివోలు రెండు రోజులు, ఒపివోలు ఒకరోజు శిక్షణ పొందారని తదానుగుణంగా వారికి డ్యూటి సర్టిఫికెట్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి రామలింగారెడ్డి, నాయకులు రావకొండ ఉపేందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీను, రవి, బాలచందర్, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, ధనుంజయ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌంట్ ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమే నా కర్తవ్యం

మరిపెడ,సెప్టెంబర్25,(ప్రభాతవార్త:



ప్రపంచంలో అతి పెద్దదైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమే నా ప్రధాన కార్యవ్యం అని పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ నాయక్ అన్నారు. గోరిచెన్ పర్వతారోహణ యాత్ర సెప్టెంబర్ 4 నుండి 19వరకు, 15 రోజులు చరిత్రాత్మకంగా నిలిచిన అరుణాచల్ అరుణాచల్ ప్రదేశ్‌లోని గోరిచెన్ శిఖరాన్ని అదిరోహించి భారతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన వార్త ప్రతినిధితో చరవాణిలో వారి అనుభవాలను వెల్లడించారు. యశ్వంత్‌నాయక్ 20ఏళ్ల వయసులో ప్రమాధకరమైన ఎత్తైన పర్వతాలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధిరోహిస్తున్నారన్నారు. విజయాలు సాదించడంపై మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పలు సాహస వీరులకు యశ్వంత్‌నాయక్ స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. తన మార్గదర్శకులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారుల సలహాల సహకారంతో ఈ స్థానంలో ఉన్నానని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ముందుకు వెళ్లలేక పోతున్నానని దాతలు ముందుకు వచ్చి ఆర్థికసాయం చేసినట్లైతే మున్ముందు మరెన్నో విజయాలు సాదిస్తానని తెలిపారు.

## విద్యాసంస్థలను సందర్శించిన జడ్పీ సిఇఓ

*గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

మండలంలోని వివిధ ప్రభుత్వ విద్యా సంస్థలను, అంగన్వాడీ కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా పరిషత్ సిఇఓ నర్మద బుధవారం సందర్శించారు. మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బా బాలికల గురుకుల విద్యాలయం, గూడూరులోని ప్రాథమిక పాఠశాల, ఎస్సీ బాలికలు, బాలుర వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సిఇవో సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. వసతిగృహాల్లో మౌలిక వసతులకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగదులను సందర్శించి అక్కడ తయారు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం గురించి, పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు చేపడుతున్న చర్యల గురించి



తెలుసుకున్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు పలు సూచనలు చేసారు. బొద్దుగొండలోని అంగన్వాడీ కేంద్రాలను కూడా సిఇఓ సందర్శించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా అక్కడ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎమ్మీఓలుగా భాధ్యతలు చేపట్టిన హెచ్ఎంలు

*గూడూరు/కేసముద్రం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*





గూడూరు, కేసముద్రం మండల విద్యాధికారులుగా ఆయా మండలాలకు చెందిన పిజి హెచ్ఎంలు బుధవారం ఎమ్మార్సీ కార్యాలయాల్లో భాధ్యతలు చేపట్టారు. అన్ని మండలాలకు రెగ్యులర్ ఎమ్మీఓలు లేక ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై పర్యవేక్షణ కరువైన పరిస్థితుల్లో ఆయా మండలాల్లో నోడల్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్న పిజి హెచ్ఎంలకు ఎమ్మీఓలుగా అదనపు భాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం గూడూరు ఎమ్మీఓగా మండలంలోని అయోధ్యాపురం హైస్కూల్ హెచ్ఎం జె రవికుమార్, కేసముద్రం ఎమ్మీఓగా మండలంలోని పెనుగొండ హైస్కూల్ హెచ్ఎం కె యాదగిరిలు భాధ్యతలు చేపట్టారు. వారిని కార్యాలయ సిబ్బంది ఆహ్వానించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ దినం

*గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



మండలంలోని అప్పరాజుపల్లి ఒకటవ నంబర్ అంగన్వాడీ సెంటర్లో బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల్లో పోషకాహార లోపాలు గుర్తించేందుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రం పరిధిలోని లబ్దిదారులకు పోషకాహార ఆవశ్యకతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వెల్‌నెస్ సెంటర్ వైద్యురాలు ప్రభావతి, ఎఎన్ఎం అఖిల, జిపి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు రమణ, రజిత, సమ్మక్క, రామకళ, చిట్టెమ్మ, భద్రమ్మ, ఆశ వర్కర్లు స్వరూప, శైలజ, సరోజన, హెల్పర్లు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు సభను జయప్రదం చేయాలి

*కేసముద్రం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



ఈనెల 30న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించనున్న పిడిఎస్‌యు 50 వసంతాల సభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పైండ్ల యాకయ్య, కందాల రంగయ్యలు కోరారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిడిఎస్‌యు సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో మనువాద భావజాలాన్ని విద్యార్థుల మెదళ్లలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సంతోష్, వెంకన్న, ప్రభాస్, ప్రశాంత్, రాజు, రమేష్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*కేసముద్రం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



ఆర్థిక పరమైన ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కాడబోయిన విజయ్ కుటుంబ సభ్యులను ఆయన మిత్రులు బుధవారం పరామర్శించారు. ఆ కుటుంబానికి అండగా నిలబడేందుకు తమవంతు సాయమందించారు. పలువురు మిత్రులు, ఉద్యోగులు కలిసి సేకరించిన మొత్తం రూ.50 వేలను విజయ్ కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు సార లాలుతో పాటు వెంకన్న, బాలాజీ, శ్రీధర్, అనిల్, కుమారస్వామి, రాజు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు నూతన కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*





పిఆర్‌టియు నూతన కార్యవర్గ ఎన్నికను బుధవారం నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని బాలుర హైస్కూల్లో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గ ఎన్నిక చేపట్టారు. మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్ రవిచంద్ర, మండల వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షుడిగా వాంకుడోతు గోపినాథ్, ఉపాధ్యక్షురాలిగా సిహెచ్ అనిత, కార్యదర్శులుగా గట్టు రజిత, గోపి, మనోహర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంక భద్రినారాయణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఉపాధ్యాయులకు అందాల్సిన పెండింగ్ బిల్లులు, డిఎలను దసరా కానుకగా అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊకె లక్ష్మయ్య, మిర్యాల సతీష్‌రెడ్డి, హాల్యానాయక్‌లు పాల్గొనగా ఎన్నికల అధికారులుగా కళ్లెం వెంకట్‌రెడ్డి, భూక్య రాంజీలు వ్యవహరించినట్లు తెలిపారు.

## ఆదివాసీ చట్టాలకు రక్షణ కల్పించాలి

*గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ హక్కుల చట్టాలకు రక్షణ కల్పించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య కోరారు. గూడూరులో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ చట్టాలకు రక్షణ కల్పించాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్నందున 29 శాఖల్లోని జిఓలను చట్టాలు చేసి 9వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఇందుకు అసెంబ్లీ సమావేశాల్లో అవసరమైన తీర్మానాలు చేయాలన్నారు. ఒక ఆదివాసీ ఎమ్మెల్యే నేతృత్వంలో ట్రైబల్ అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీ షెడ్యూలు ప్రాంతాల్లో పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకోవాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ మహిళల పట్ల జరుగుతున్న వేధింపులు, అత్యాచార ఘటనలపై నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలన్నారు. అదే విధంగా ఆదివాసీ సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఆదివాసీ చట్టాలను పటిష్టం చేయాలన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములను పరిరక్షించాలని, రాబోయే రోజుల్లో ఆదివాసీలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగా ఇన్‌స్ట్రక్టర్‌ల నియామకాలు

*గూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో యోగా శిక్షణ ఇచ్చేందుకు ఇన్‌స్ట్రక్టర్ల నియామకం కొరకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రవణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ గూడూరు ఆయుష్ మందిర్‌తో పాటు జిల్లాలోని ఆయుష్ మందిర్‌లలో యోగా శిక్షకులుగా పని చేసేందుకు 20 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ఇందుకొరకు ఈనెల 27న వరంగల్‌లోని ఆయుష్ హెడ్‌క్వార్టర్స్‌లో ఎంపిక ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. గూడూరు, తొర్రూరు, వడ్డేకొత్తపల్లి, కురవి, ముల్కనూర్, చిన్నముప్పారం, జమాండ్లపల్లి, మన్నెగూడెం, బయ్యారంలలోని ఆయుష్ మందిరాల్లో ఇన్‌స్ట్రక్టర్లు అవసరమున్నారని తెలిపారు. ప్రతి కేంద్రంలో ఒక మహిళ, ఒక పురుష ఇన్‌స్ట్రక్టర్ నియామకం ఉంటుందని, అర్హత కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు తమ కార్యాలయంలో లేదా 961023476 నంబర్‌కు సంప్రదించాలని శ్రవణ్‌కుమార్ కోరారు.

## మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేసే మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం జిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణపురం మండలం బస్వరాజుపల్లిలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో 200మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ట్రస్టు బృందాన్ని స్థానికులు అభినందించారు. కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్‌పై అవగాహన

*శాయంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో పోషన్ అభియాన్‌పై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. బరువు, ఎత్తు తక్కువగా ఉన్న చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, హెల్త్ నర్స్ విజయ, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలను మెరుగుపరచడంలో సీసీ కెమెరాల పాత్ర ఎంతో ముఖ్యం..

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### చెల్పూర్‌లో రూ.6లక్షలతో 55సీసీ కెమెరాల ప్రారంభం

### పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరన్ ఖరే

**గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**
శాంతి భద్రతలను మెరుగుపరచడంలో సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నాడు. బుధవారం చెల్పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోలీసన శాఖ ఆధ్వర్యంలో రూ.6లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కమ్యూనిటీ సీసీ కెమెరాలు నేర నివారణ, ప్రజల రక్షణ, పోలీసుల పనితీరును మరింత మెరుగుపరచడంలో కీలకంగా ఉంటాయన్నారు. గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం పట్ల అభినందించారు. దొంగలను, నేరాలకు పాల్పడిన వ్యక్తులను, అల్లర్లకు పాల్పడిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రజల సహకారం ఉండాలని, దత్తత తీసుకొని సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విడతల వారిగా నియోజకవర్గం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. చెల్పూర్ ప్రాపంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, సింగరేణి, కెటిపిపి పరిశ్రమలున్నాయని తెలిపారు. చెల్పూర్ నుండి గూడెప్పాడు వరకు 660కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి వ్యాపారులు, ఉద్యోగులు విదేవాల్లో స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కాఆలని ఆయన పిలుపునిచ్చారు. సర్వే నంబర్ 134లో ప్రభుత్వ విద్యా సంస్థలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెరువులు అన్యక్రాంతం కాకుండా రక్షణ నిమిత్తం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రానున్న 15రోజుల్లో భూమాత పోర్టల్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఎప్పటి నుండే ప్రభుత్వ భూముల్లో సేద్యం చేస్తున్న రైతులకు పట్టాలు జారీ చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**పటిష్ట పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ముఖ్యం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలు పటిష్టం పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. ప్రమాదాలు, అధికవేగంతో వెళ్లే వాహనాలు నిశిత పరిశీలన ఉంటుందని, క్షణాల్లో సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో సీసీ కెమెరాలు ద్వారా పటిష్ట పర్యవేక్షణ జరుగుతుందని, ప్రజలకు చాలా ఉపయోగకరమని తెలిపారు. త్వరలో గ్రామాలు, మండలాలు, ప్రధాన కూడళ్లలో జిల్లా మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. సాంకేతిక వినియోగం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.





## కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయండి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**హన్మకొండ జిల్లా బ్యూరో–ప్రభాతవార్త**

ప్రముఖ ప్రజాకవి,పద్మ విభూషన పురస్కార గ్రహీత కాళోజీ నారాయణ రావు పేరిట నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు.బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కాళోజీ కళాక్షేత్రంలో నిర్మాణం పూర్తయిన వాటర్ ఫౌంటేషన్, లాన్, ఫోటో, ఆర్ట్స్ గ్యాలరీ, ఆడిటోరియం, ఆడిటోరియానికి సంబంధించిన ప్రొజెక్టర్ స్క్రీన్, సౌండ్ సిస్టం, విద్యుదీపాలు, వేదిక, కళాకారుల మేకప్ రూమ్, ర్యాంప్ లైట్స్, తదితర పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులకు ఏర్పాట్లకి సంబంధించాన పనులపై పలు సూచనలు చేశారు.ప్రారంభోత్సవ రోజున కార్యక్రమాల ఏర్పాట్లను గురించిన వివరాలను కూడా పిఓ అజిత్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్‌లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం రోజున కార్యక్రమాల ప్రారంభం నుంచి ముగింపు వరకు ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కుడా ఈఈ భీమ్ రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్,సెప్టెంబర్16,ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ల్యాబ్, ఫార్మసి, ఇన్,అవుట్ పేషంట్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి రోగులతో మాట్లాడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతివార్డులో మందులు, కావాల్సిన వైద్య పరికరాలు అన్ని అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి ప్రజలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వారికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నారు. కలెక్టర్ వెంట డిప్యూటి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మినారాయణ, ఆర్ఎంవో డాక్టర్ జగదీశ్వర్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



## బల్దియాకు దక్కిన అరుదైన గౌరవం

### నైబర్‌హుడ్ ఛాలెంజ్ పోటీలో బల్దియాకు ఎక్స్‌లెన్స్ సర్టిఫికెట్



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
బల్దియా సిగలో మరో మణిహారం చేరింది. కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి గృహ మంత్రిత్వ శాఖ (ఎంఓహెచ్‌యుఎ) ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో స్మార్టు సిటీ నగరాలకు సంబంధించి జరిగిన సమావేశంలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ (ఎన్ఎన్‌సి) పోటీల్లో ఇతర నగరాలతో పోటీ పడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన తొలి టాప్ 5 నగరాలకు కేంద్ర మంత్రిత్వ శాఖ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అందజేసినట్టు బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు. ఎన్ఎన్‌సి పోటీల్లో బెంగుళూరు, ఇండోర్, జబల్పూర్, కొచ్చి నగరాలతో వరంగల్ మహా నగరం టాప్ 5లో చోటు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ రావడానికి కృషి చేసిన జిడబ్ల్యుఎంసి కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ వరంగల్ నగరానికి రావడం మనందరికీ గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం గతంలో 100 స్మార్టు సిటీ నగరాలను ఎంపిక చేయడం జరిగిందని, తిరిగి ఇందులో నుంచి ఫేజ్–1లో భాగంగా నర్చరింగ్ నైబర్ హుడ్ ఛాలెంజ్ పేరుతో నిధులు అందజేసి నిర్ణీత సమయంలో పార్కులను ఏర్పాటు చేయడానికి పోటీలు నిర్వహించిన నేపథ్యంలో నగర వ్యాప్తంగా ఎంహెచ్ నగర్‌లో చిట్టి పార్కు 56 గంటల రికార్డు స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీంతో పాటు క్రిస్టియన్ కాలనీలో నైనర్హుడ్ పార్కు, కరిమాబాద్‌లో గుండు బావి, శ్రీనగర్ కాలనీలో సెన్సోరి పార్కు ఎల్‌పి స్కూల్‌లో సైన్సు పార్కు, అంబేద్కర్ కూడలి వద్ద బుద్ధ ప్లాజాలను నిర్దేశిత సమయంలో ఏర్పాటు చేసి డాక్యుమెంటేష్‌ను ఎంపిక కమిటీకి పంపించడం జరిగిందని వాటిని పరిశీలించిన కమిటీ దేశ వ్యాప్తంగా 5 నగరాల్లో బల్దియాకు ఎక్స్‌లెన్స్ సర్టిఫికెట్ (అవార్డు) ఎంపిక చేసిందని ఫేజ్–2లో భాగంగా నగరంలో మరికొన్ని పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేసే అవకాశం ఉన్నట్లు మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్మార్టు సిటీ ప్రాజెక్టు మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్ చేతుల మీదుగా ఎక్స్‌లెన్స్ సర్టిఫికెట్ (అవార్డు) స్వీకరించినట్టు ఎస్ఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వరంగల్ : వరంగల్ క్రైమ్, వరంగల్ విద్యా, వైద్యం,
ఖిలా వరంగల్, మామునూరు, వర్ధన్నపేట, గీసుగొండ.
హన్మకొండ : హన్మకొండ టౌన్,ఖాజీపేట, దామెర,
ధర్మసాగర్, వేలేరు, ఆత్మకూరు.
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## అంబేద్కర్ విగ్రహ ధ్వంసం భారత జాతికి అవమానమే

నల్లబెల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ నిర్మాత సమానత్వం, సమన్యాయం అనే మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం భారత జాతికే తీరని అన్యాయమని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నోల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భోనగిరి జిల్లా కేంద్రంలోని కొంత మంది దుండగులు కావాలనే భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం సవ్యసమాజం తలదించుకునే ఘటన అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలకులు తమ పదవుల కోసమే తప్ప ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కారువయ్యాడని ఆయన దుయ్యబట్టారు. అంబేద్కర్ ఒక మహామహానుభావుడని, ఏ కులానికో, ఏ వర్గానికో నష్టం చేసిన వాడు కాదని, రాజ్యాంగంలో అన్ని సమాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పించాలనే ఉద్దేశంలో ప్రపంచంలోనే మేటైన భారత రాజ్యాంగాన్ని రచించాడన ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇలాంటి మహానుభావుడి విగ్రహాల ద్వంసానికి పాల్పడిన వ్యక్తులను, దుండగులను కఠినంగా శిక్షించి భారత జాతి గౌరవాన్ని కాపాడాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరోమారు ఇలాంటి దాడి సంఘటనలు పునరావృతం అయితే, దేశవ్యాప్త ఆందోళనలను అనగారిన వర్గాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపడుతామని ఆయన పేర్కొన్నారు. దుండగులను కఠినంగా శిక్షించి భారత జాతి గౌరవాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, ఏబీఎస్ఎఫ్, జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, కొండి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సౌకర్యం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మండలంలోని కోనాపురం గ్రామంలో గల లక్ష్మినర్సింహస్వామి ఆలయం హెల్త్ సెంటర్‌కి కరెంట్ లభించిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ తెలిపారు. గ్రామస్తుల విన్నపం మేరకు ఆలయానికి సబ్ సెంటర్‌కు కావలసిని ఎస్టిమేషన్ వేయడం జరిగిందన్నారు. దీంతో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కరెంట్ డిపార్మెంట్ కాంట్రాక్టర్ ఆదిరెడ్డి ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టే తిరుపతి రెడ్డి, పురం మల్లయ్య మండల అనిల్‌లు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హెల్త్ సెంటర్‌కి కరెంటు కనెక్షన్ కొరకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించి చొరవ తీసుకున్నందుకు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన గ్రామ కాంగ్రెస్ నాయకులకు మండల అధ్యక్షులు గోపాల్ నాయక్‌కి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## ఇంటి పన్ను వంద శాతం వసూలు చేయాలి

**-డిఎల్‌పివో రాజీవ్ కుమార్**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

పెండింగ్‌లు ఉన్న ఇంటి, నల్లా పన్నులను కార్యదర్శులు వంద శాతం వసూలు చేయాలని నర్సంపేట డీఎల్‌పీవో రాజీవ్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలల్లోని పారిశుధ్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ పన్నుల వసూల్‌ను వేగవంతం చేయాలన్నారు. పల్లె పకృతి వనాల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీధర్ రాజు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన బీసీ నాయకులు

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జ్ సోల్తీ సారయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబరాది మల్లేశం, శీలం వీరన్న, శీలం వెంకటనారాయణ, శ్రీనివాస్, పంజాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-అంబటి శ్రీనివాస్**

నర్సంపేట, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి అంబాటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ డివిజన్ కమిటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం దానితో పాటు 25వేల పెన్షన్, విద్య, వైద్యంలో ఉచిత సేవలు ఉచిత రవాణ సౌకర్యం పాసులు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాలలో ప్రధాన్యత ఇవ్వాలని కోరారు. 1200 మంది ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అధికారం చేపట్టి పది ఏళ్ల దోచుకుతిన్నాడని అన్నారు. నియంత విధాలను అవలంభించిన రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తన కుటుంబ సభ్యులు కోట్లకు పాడేగలెత్తారని అని అన్నారు. కేసీఆర్ విధానాలను వ్యతిరేకించిన రాష్ట్ర ప్రజలు ఆయన గద్దెదింపి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారుల హామీలన్నీ అమలు చేస్తారని నమ్మకంతో ఉన్నారని అన్నారు. ఉద్యమకారుల డిమాండ్ల సాధన కోసం త్వరలో ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సును నిర్వహిస్తామని ఈ సదస్సుకు ప్రొఫెసర్ కోదాండరామ్, హరగోపాల్‌లను ఆహ్వానిస్తామన్నారు. ఈ సమావేశంలో గుంటి రాంచందర్, బోనగాని రవీందర్, సోల్తీ సాయికుమార్, ఎండి సందాని, సాంబరాది మల్లేశం, గుంటి సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖాధికారి మంకిడి వీరభద్రంకు ఘనసన్మానం

గార్ల, సెప్టెంబర్25 ప్రభాతవార్త:



మండల విద్యాశాఖ ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంకిడి వీరభద్రంను ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్(ఎటిఎఫ్) ఆద్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎటిఎఫన ఆద్వర్యంలో పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు మండలంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, మండలంలో నెలకొని ఉన్న విద్యాశాఖ సమస్యల పరిష్కారంనకు కృషి చేసి నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు మోకాళ్ళ రామచంద్రు, జిల్లా అద్యక్షులు సిద్దబోయిన భిక్షం, ప్రధానకార్యదర్శి కల్తి భాస్కర్, ప్రదానోపాద్యాయులు జోగయ్య, కబ్బాకుల వెంకన్న, చంచు రవీందర్, పూనెం రవికుమార్, జబ్బా వీరస్వామి, ఊకే సారంగపాణి, తదితరులున్నారు.

## ఆయిల్ ఫామ్ తోటలతో అధిక దిగుబడులు

దుగ్గొండి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



రైతులు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేస్తే మెలైన పంటలు వస్తాయని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి సంగీతలక్ష్మీ అన్నారు. మండలంలోని ముద్దునూర్, గోపాలపురం గ్రామంలో బుధవారం ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడి పెట్టి అధిక దిగుబడులు సాధించాలన్నారు. అనంతరం ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించారు. ఆయిల్ ఫామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నీటి యాజమాన్యం పురుగుల యాజమాన్యం గురించి తీసుకోవాలసిన జాగ్రత్తలు వివరించారు. డ్రిప్ పరికరాలపై అవగాహన కల్పించారు. ఎరువులను డ్రిప్ ద్వారా పంపే విధానంలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ భావనిప్రసాద్, జిల్లా ఉద్యాన శాఖాధికారి టెక్నికల్ రాకేష్, ఉద్యానవన శాఖాధికారి జ్యోతి, అనిల్, కార్తీక్, కర్ణాకర్, అజ్మీరావస్త్రాం, రజామౌళి, రైతులు మల్లికార్జున గుప్తా, బాబురావు, నర్సిరెడ్డి, సదానందం, జైకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయులను సమస్యలను వెంటనే పరిష్కారించాలని టిపిటిఎం రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. మండలంలోని తొగర్రాయి మహ్మదాపురం, చలపర్తి, మల్లంపల్లి, తిమ్మంపేట, మర్రిపల్లి, ఉన్నత ప్రాథమిక పాఠశాలలో బుధవారం సభ్యత్వ నమోదు అనంతరం ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులు వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కాలం చెల్లిన రేషనలైజేషన్ నిబంధనలు సవరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న చోట ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో 11మంది పిల్లలు ఉన్నచోట ఇద్దరు ఉపాధ్యాయులు 60మంది ఉన్నచోట కూడా ఇద్దరే ఉపాధ్యాయులు ఉంచాలని అదేశించడం సరికాదన్నారు. 5తరగతులకు 18 సబ్జెక్టులను ఇద్దరు ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులను పూర్తిగా దూరం చేసేలా ఈ నిబంధనలు ఉన్నాయని అని అన్నారు. 40మంది పిల్లలు దాటితే ముగ్గురు టీచర్లను ఇచ్చి ఇప్పుడు తీయడం ఎందుకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉమ్మడి ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా నాయకులు ఈదుల వీరస్వామి, నల్లబెల్లి మండల కన్వీనర్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపుకు గురైన రాష్ట్ర నాయకుడికి ఆర్థిక చేయూత

గార్ల, సెప్టెంబర్15 ప్రభాతవార్త:

ఇటివల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఖమ్మంలోని మున్నేరు వరదతాకిడి ముంపుకు గురైన సిపిఎం రాష్ట్రనాయకులు పి.సోమయ్య కుటుంబానికి సిపిఎం పార్టి ఆద్వర్యంలో ఆర్ధిక చేయూత అందించారు. బుధవారం మండల కమిటి ఆద్వర్యంలో ఖమ్మంలోని దంసలాపురం గ్రామంలో నివాసం ఉంటున్న రాష్ట్రనాయకులు సోమయ్య కుటుంబాన్ని సందర్శించి మంచిచెడులు తెలుసుకొని 15వేల రూపాయలు నగదును ఆర్ధిక సహాయాన్ని అందించి మనోధైర్యంను అందించారు. ఆర్ధిక సహాయం అందించిన సిఇపెం నాయకులకు రాష్ట్రనాయకులు సోమయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మండల నాయకులు కందునూరి ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవిందు, చింత ఎల్లయ్య, సంగు నాగరాజు తెలగర్ల నాగేశ్వరావు, తదితరులున్నారు.

## -ఒక్క సీసీ కెమెరాల 100మంది పోలీసులతో సమానం..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*భూపాలపల్లి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. శాంతి భద్రతలు పర్యవేక్షణలో మన రాష్ట్రం ముందంజలో ఉందని తెలిపారు. రంగాపూరన గ్రామంలో జరిగిన దొంగతనం సీసీ కెమెరాలు పరిశీలన ద్వారా చేధించామని అన్నారు. నేరాలను త్వరగా డిటెక్ట్ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీసీ కెమెరాల్లో వాస్తవం నిక్షిప్తం అవుతుందని అన్నారు. భద్రత కోసం ఏర్పాటు చేసిన కెమెరాలు ప్రజల సహకారం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కమిటీ పర్యవేక్షణ ఉంటుందని నేరాల ఆదారాలు, ప్రమాదాలు త్వరితగతిన గుర్తించి శిక్షలు అమలయ్యేలా సీసీ కెమెరాలు పని చేస్తాయని పేర్కోన్నారు. అనంతరం సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకారం అందించిన దాతలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ సత్యనారాయన రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఎస్పీ సంపత్ రావు, చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 11ఏండ్ల అనుబంధాన్ని మర్చిపోలేం..

### -సన్మాన సభలో బదిలీ ఉపాధ్యాయ బృందం

### -ఉపాధ్యాయులకు విద్యార్థుల ఘన వీడ్కోలు

*గణపురం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*




మోడల్ పాఠశాల కళశాలతో 11ఏండ్ల అనుబంధాన్ని మర్చిపోలేమని సన్మాన సభలో బదిలీ ఉపాధ్యాయ బృందం అన్నారు. బుధవారం గణపురం మోడల్ పాఠశాలలో గతవారం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల నూతన ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్తులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ..పాఠశాల ప్రారంభం నుండి తాము ఇక్కడే పని చేశామని 11ఏండ్ల పాటు తమకు పాటశాలతో అనుబంధం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోకుండా బదిలీపై వెళ్లడం ఆవేదన కలిగిస్తున్నా బదిలీలు సహజమని వారికి సందర్భంగా అన్నారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థితిలో ఉన్నారని వారిని చూసి ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. మళ్లీ అవకాశం ఉంటే మోడలన పాఠశాలలో పనిచేసేందుకు తప్పకుండా వస్తామని విద్యార్థుల ఘన వీడ్కోలును మర్చిపోలేమని ఈసందర్భంగా అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు పూలమాలలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం విద్యార్థులు 11ఏండ్ల పాటు ఉపాధ్యాయ బృందంతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ కంటతడి పెట్టారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి : సరోత్తం రెడ్డి

### -టీపస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం

*చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని బిజేపి రిటైర్డ్ టీచర్స్, ఎంప్లాయిస్ స్టేటన కో-కన్వీనర్ పులి సరోత్తం రెడ్డి డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని స్థానిక హైస్కూల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురు వందనం కార్యక్రమాన్ని మండల ఉపాధ్యక్షుడు కానుగుల రఘుపతి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. టిపస్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాద్యాయులను గుర్తించి, సన్మానించడం అభినందనీయమని సరోత్తం రెడ్డి అన్నారు. సమావేశంలో తహశీల్దారన హేమ, ఎంఈఓ రఘుపతి, జిల్లా అధ్యక్షుడు ములకల రఘుపతి, జిల్లా అధ్యక్షుడు ములకల తిరుపతి, ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ బుర్ర సదయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపగాని భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*చిట్యాల, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి బుధవారం పరామర్శించారు. మండలకేంద్రానికి చెందిన సిఐ కుటిచర్ల స్వామి తండ్రి నరసయ్య మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానభూతిని వ్యక్తం చేశారు. అలాగే రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడిన కొత్తపేట గ్రామానికి చెందిన మధురకవి దినేష్ కుటుంబ సభ్యులను, ఒడితల గ్రామానికి చెందిన యాంసాని భద్రయ్య, కోడూరి రాజసన్నయ్య, అందుకుతండా గ్రామానికి చెందిన భూక్య పూల్సింగ్ నాయక్లు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను వేర్వేరుగా పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ గొర్రె సగరన, పిఏసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, మండల యూత్ అధ్యక్షులు తౌటం నవీనన, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, మాజీ సర్పంచ్లు బైరం భద్రయ్య, పులి వెంకట్, పిఏసిఎసన డైరెక్టర్ దామెర రాజు, మండల నాయకులు పాండ్రాల వీరస్వామి, అల్లం రవీందర్, శ్రీను నాయక్, నాగేందర్, వైకుంఠం, రాచూరి మొగిలి, లక్కాకుల నారాయణ, రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ శంకర్, నరేష్, అజ్మీరా రాజు నాయక్, సమ్మయ్య, రాజు, తిరుపతి,నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వాహనాలు పట్టుబడితే సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తాం

### -ట్రాఫిక్ రాణా ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్



*భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త*

నెంబర్ ప్లేట్లఏని వాహనాలు పటుట్బడితే సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని ట్రాపిక్ రాణా ఎస్సై చంద్రగిరి శ్రీనివాసన అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నేటి నుంచి నెంబర్ ప్లేట్ లేని వాహనాలు పట్టుబడితే సీజ్ చేసి కోర్టుకు అప్పగిస్తామని భూపాలపల్లి ట్రాఫిక్ ఎస్సై చంద్రగిరి శ్రీనివాసన స్పష్టం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోజు 10నుంచి 15నెంబర్ ప్లేట్లేని వాహనాలు పట్టుబడుతున్నాయని, జరిమానాలు విధిస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడంలేదని అన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేవాల మేరకు గురువారం నుంచి సీజ్ చేస్తామని స్పష్టంగా తెలిపారు. కోర్టుకి అప్పగిస్తే జడ్జీ భారీ జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. వాహనదారులంతా తప్పక గమనించి వారి వాహానాలకు నెంబర్ ప్లేట్లను బిగించుకోవాలని సూచించారు. లేని పక్షంలో తదుపరి తీసుకునే చర్యల పట్ల ఇబ్బందులు పడవద్దని అన్నారు.

## గంజాయి, డ్రగ్స్కు యువత దూరంగా ఉండాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

యువత, గంజాయి మరియు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్బాబు ఆద్వర్యంలో పోలీసులు దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు సమీపంలో యువతకు అవగాహన కల్పించారు. దేశానికి వెన్నుముక అయిన యువతను కబలిస్తున్న గంజాయి, డ్రగ్స్ను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, గ్రామాల్లో గంజాయిని, అమ్మేవారిని, సేవించే వారిని ప్రభుత్వ స్థలాల్లో లేదా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారు ఉంటే పోలీసులకు సమాచారాన్ని అందజేయాలని దుమ్ముగూడెం ఎస్సై గణేష్ తెలిపారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలంటే యువత, ప్రజలు పోలీసులు కలిసికట్టుగా పోరాడితేనే విజయం సాధించగలుగుతామని, డ్రగ్స్ మహమ్మరి ఎందరో జీవితాలను నాశనం చేస్తుందని ఆయన యువతకు తెలిపారు. డ్రగ్స్ అమ్మే వారి వివరాలు తెలిస్తే వెంటనే స్థానిక పోలీసులకు గాని, 100కు గాని ఫోన్ చేసి వివరాలు తెలిపాలని, వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా యువతకు,ప్రజలకు తెలిపారు.

## ప్రజాపక్షాన బిఆర్ఎస్ అలుపెరగని పోరాటాలు చేస్తుంది

### -కేటీఆర్

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



బిఆర్ఎస్ అధికారంలో ఉన్నా లేకున్నా ఎప్పుడు ప్రజల పక్షానే పోరాటం చేస్తుందని మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుదవారం తెలంగాణ భవన్లో హన్మకొండ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో సమావేశమైన కేటిఆర్ సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మొదటి 14 ఏళ్ల ఉద్యమ పార్టీగా ఉంది. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా సరే పెద్ద నేతలతో కొట్లాడి పోట్లాడి తెలంగాణ సాధించుకున్నాం. ఢిల్లీని ఒప్పించి మెప్పించాం. తెలంగాణ కలను సాకారం చేసుకున్నాం. 24 ఏళ్ల ప్రస్థానంలో 14 ఏళ్లు ఉద్యమ పార్టీగా, పడేండ్లు అధికార పార్టీగా ఉన్నాం. ఇప్పుడు మనం పోషిస్తున్న ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త రాష్ట్రంలో చాలా మంది మన దిక్కే చేస్తున్నారు. ఈ సమయంలో పార్టీని బలోపేతం చేసుకోవాలి. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలను శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత దృఢంగా తయారు కావాలి. ఈ సమయంలోనే మనం పార్టీ నిర్మాణం చేసుకోవాలి. ఆ దిశగా దృష్టి సారించాలే. వినయ్భాస్కర్ నిబద్దత గల నాయకులు. తెల్లారి లేస్తే ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్భాస్కర్ ఓడిపోవడం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. ఆయన ఓటమికి కారణం మనం చేసింది చెప్పుకోలేకోవటమేనని తెలుసుకున్నాం. తెలంగాణలోనే అతి పెద్ద హాస్పిటల్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ వరంగల్కు ఐటీ కంపెనీలను మనమే తెచ్చాం. అయినా సరే దాన్ని చెప్పుకోలేకపోయాం. వరంగల్లో మనం పూర్తి చేసిన కాల్వ విషయంలో సిగ్గు లేకుండా ఇప్పుడున్న ఎమ్మెల్యే పూలాభిషేకాలు చేయించుకుంటున్నాడు. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయనిదానికి క్రిడిట్ తీసుకుంటున్నారు. కార్యకర్తలు నాకు ఏమీ ఒరిగిందని కొంత నిరాశ చెందారు. నాకు ప్రత్యేకంగా ఏమి రాలేదంటూ కార్యకర్తలు బాధ పడ్డ విషయం నిజమే. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారు. దేశంలోనే అత్యధిక ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పినప్పటికి అవతల వారి మాటలు నమ్మి యువత మనకు దూరమైంది. తప్పుడు ప్రచారాల కారణంగా మనకు దగ్గరగా ఉన్న వర్గాలు దూరమయ్యాయి. మన మీద ఎన్నో రకాలుగా దుష్ప్రచారాలు చేస్తూ చెప్పిన అబద్దాన్ని పదే పదే చెబుతూ యూట్యూబ్లలో మన మీదే మనకే అనుమానం వచ్చేలా చేశారు. అయినా సరే ఈ ఓటమి కూడా మనకు మంచిదే. గాది ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది. చిట్టి నాయకుడు ఉంటేనే కదా కేసిఆర్ విలువ తెలుస్తుంది. ఆడ బిడ్డలకు తులం బంగారం అన్నాడు తులం ఇనుము కూడా లేదు. ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్రెడ్డి లగ్గం పక్కా చేస్తారు. అత్తకు నాలుగు వేలు, కొడలుకు రూ.2500 అన్నాడు. బంగారం అన్నాడు. తులం బంగారం అన్నాడు. ఏదిలేదు. 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే 25లక్షల కార్డులకు మాత్రమే గ్యాస్ సిలిండర్లకు పథకం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. పది నెలల్లో ఒక్కటంటే ఒక్కటి ఈ ప్రభుత్వం పనికొచ్చే పని చేసిందా. అసలు ముఖ్యమంత్రిని అయితా అని రేవంత్రెడ్డి కూడా అనుకోలే. ఆయన దోస్తులే నాకు చెప్పారు. 2028లో సీఎం అవుదామనుకున్నాడు. అందుకే ఈ సారి నోటికి వచ్చినట్లు అడ్డగోలు అబద్దాలు చెప్పాడు. నిజంగా బరువు, బాద్యతలు ఉన్నోడు ఇట్ల చెప్పాలంటే భయపడుతాడు. మొత్తానికి ఊహించని విధంతా తంతే గారాల బుట్టలో పడినట్లు రేవంత్రెడ్డి సీఎం అయ్యాడు. కానీ ఆయనకు పరిపాలన అనుభవం లేదు. రాభోయే కాలంలో కాంగ్రెస్కు కాలం చెల్లక తప్పదని, అవి చేసిన తప్పుడు ప్రచారాలే అందుకు నిదర్శనంగా మారుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చేయూత ట్రస్ట్

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కృష్ణసాగర్ పంచాయతీ భత్తుల నగర్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో సోడీ వెంకటేష్ అనే గిరిజన నిరుపేదకు చెందిన పూరి ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో నిస్సాయస్థితిలో ఉండగా బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు దృష్టికి రాగానే బుధవారం రేకులు ఇల్లు నిర్మాణానికి రూ.5వేలు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కైఫ్ నాగిరెడ్డి, జక్కిరెడ్డి, మల్లారెడ్డి, గాది నర్సిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, శనగామల్లేశ్వరరావు, కామిరెడ్డి వెంకటరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బాలు, చేతుల వాసు తదితరులు పాల్గొన్నారు.